





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 284 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 20 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 284 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE FRI 20 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur



## బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేశ్ భేటీ

- ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఏఐ టూల్స్ వినియోగంపై చర్చ
- నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం
- ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీక్ష

వివరాలు 2లో..



## నేరస్తులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ పై ఫైర్ అయ్యారు సీఎం చంద్రబాబు. నేరస్తులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. రౌడీలకు విగ్రహాలు పెడతారా.. . ఎవరైనా నేరాలను ప్రోత్సహిస్తారా అంటూ ప్రశ్నించారు చంద్రబాబు. చంపండి, నరకండి అంటూ ఎవరైనా మాట్లాడతారా, హింసను ప్రోత్రసహిస్తూ పోలీసులపై నిందలు మోపుతారా అంటూ మండిపడ్డారు చంద్రబాబు. తమ ప్రభుత్వం ఎవరిని టార్గెట్ చేయలేదని, చట్టం

వివరాలు 2లో..

# వీళ్లా మహిళల గౌరవాన్ని కాపాడేది?

## మహిళలంటే ఎవరికి గౌరవం ఉన్నట్లు.. మాకా లేక చంద్రబాబుకా?: జగన్

- అక్కాచెల్లెమ్మలకు 32 లక్షల ఇళ్ల పట్టాలను మా ప్రభుత్వం ఇచ్చింది
- అందులో 22 లక్షల ఇళ్లు సాంక్షన్ చేశాం, 10 లక్షల ఇళ్లు కట్టించి ఇచ్చామన్న జగన్
- నామినేటెడ్ పదవుల్లో 50 శాతం మహిళలకు ఇచ్చేలా చట్టం తీసుకొచ్చామని వ్యాఖ్య
- అత్యాచారానికి గురైన దళిత బాలికను ఫిర్యాదు చేయకుండా బెదిరించారన్న జగన్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లో అక్కాచెల్లెమ్మలకు అండగా ఉన్నది, మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయాలని తపన పడ్డది తమ ప్రభుత్వమేనని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెప్పారు. మహిళలకు సమాన ప్రాధాన్యం దక్కాలని చిత్తశుద్ధితో కృషి చేశామని వివరించారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించామని, ఇందుకోసం ప్రత్యేకంగా చట్టం తీసుకొచ్చి అమలు చేశామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని 32 లక్షల నిరుపేద మహిళలకు వారిపేరుతోనే ఇళ్ల పట్టాలను జారీ చేశామని గుర్తుచేశారు. అందులో 22 లక్షల ఇళ్లను సాంక్షన్ చేసి, పది లక్షల ఇళ్లను నిర్మించి ఇచ్చామని వెల్లడించారు. మహిళలంటే గౌరవం ఎవరికి ఉందనేది ఈ చర్యలతో తెలిసిపోతుందని చెప్పారు.

### మహిళలకు చంద్రబాబు చేసిందేంటి?

మహిళల పట్ల చంద్రబాబుకు నిజంగా గౌరవం ఉందా అని జగన్ ప్రశ్నించారు. నిజంగా మహిళలపై గౌరవం ఉంటే రాష్ట్రంలో అక్కాచెల్లెమ్మలపై దారుణాలు జరుగుతుంటే చర్యలు ఎక్కడ తీసుకున్నారని నిలదీశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి ప్రాంతంలో, మాజీ మంత్రి పరిటాల సునీత స్వగ్రామం వెంకటాపురానికి కూతవేటు దూరంలో ఉన్న ఏడుగుర్రాలపల్లిలో దళిత బాలికపై దౌర్జన్యం జరిగిన సంగతి జగన్ గుర్తుచేశారు. గ్రామానికి చెందిన దళిత బాలికపై టీడీపీ నేతలు కొందరు సామూహిక అత్యాచారం చేసి బెదిరించారని చెప్పారు. వారి బెదిరింపులకు భయపడి బాధిత కుటుంబం మౌనాన్ని ఆశ్రయించగా.. బాలిక గర్భందాల్చడంతో విషయం బయటపడిందని గుర్తుచేశారు. అయితే, కనీసం ఫిర్యాదు కూడా ఇవ్వనీయకుండా బాధిత కుటుంబాన్ని నిందితులు బెదిరించారని ఆయన ఆరోపించారు. బాధిత బాలికకు న్యాయం చేయాలనే తపన, నిందితులపై చర్యలు తీసుకోవాలనే ఆలోచన చంద్రబాబుకు లేదని జగన్ దుయ్యబట్టారు. మరో గిరిజన బాలిక కనిపించకుండా పోతే ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని,

ఆ తర్వాత ఆ బాలిక శవమై కనిపించిందని గుర్తుచేశారు. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో అప్పు చెల్లించలేదనే కారణంతో ఓ మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేశారని జగన్ వివరించారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాక అప్పుడు చంద్రబాబు స్పందించారని విమర్శించారు. ఈ సంఘటనలను బట్టి మహిళలంటే ఎవరికి గౌరవం ఉందో ప్రజలే నిర్ణయించాలని జగన్ అన్నారు.

## జగన్... 'యోగాంధ్ర'లో పాల్గొని ఫ్రస్ట్రేషన్ తగ్గించుకో



- జగన్ మానసిక పరిస్థితి బాగోలేదన్న మంత్రి అనగాని
- గంజాయి బ్యాచ్, ఉన్మాదులతో జగన్ తిరుగుతున్నారని ఆరోపణ
- జగన్‌లో ఎర్రగడ్డ ఆసుపత్రి రోగుల లక్షణాలున్నాయని తీవ్ర విమర్శ
- 2024 ఎన్నికల ఫలితాలతో జగన్ మానసిక స్థితి దెబ్బతిన్నదని వ్యాఖ్య

వివరాలు 2లో..

## జగన్ పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసిన షర్మిల



- బెట్టింగ్ లకు పాల్పడిన వారి కుటుంబాలకు పరామర్శలా అని షర్మిల ప్రశ్న
- బెట్టింగ్ లకు పాల్పడిన వారికి విగ్రహాలు కట్టడమేమిటని మండిపాటు
- బల ప్రదర్శనలు చేసి ప్రాణాలు తీసే హక్కు ఎవరిచ్చారన్న షర్మిల

వివరాలు 2లో..




## ఎడిటర్ వ్యూ

# ట్రయల్ రన్ కోసమేనా?

వైసీపీ అధినేత జగన్ మరొకసారి పాదయాత్ర చేయడానికి సిద్ధమయ్యారు. అందుకోసమే ట్రయల్ గా ఇప్పుడు జిల్లాలను పర్యటిస్తున్నారట. ప్రజల్లో తనకు ఉన్న ఇమేజ్ తగ్గిందా? లేదా? అన్న అంచనాలను వేసుకోవడానికే జగన్ ఈ రకమైన పర్యటనలు చేపట్టినట్లు పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. అన్ని ప్రాంతాల్లో తాను పర్యటించిన తర్వాత పాదయాత్రకు శ్రీకారం చుట్టాలని జగన్ భావిస్తున్నారని తెలిసింది. 2019 ఎన్నికలకు ముందు చేపట్టిన యాత్ర సక్సెస్ అయి అధికారం దక్కడంతో ఈసారి కూడా అదే ఫార్ములాతో వెళ్లాలన్నది జగన్ అభిప్రాయంగా ఉంది. అయితే ఏ సమయంలో పాదయత్ర నిర్వహిచాలన్నది ఇంకా నిర్ణయించకపోయినా 2027 లో యాత్రకు శ్రీకారం చుట్టే అవకాశముందని సీనియర్ నేతలు ఒకరు తెలిపారు.

**మరోసారి కాళ్లకు పనిచెప్పి...**

వైఎస్ జగన్ మళ్లీ పాదయాత్రతో జనంలోకి వెళ్లడానికే నిర్ణయించుకున్నారు. రాయలసీమలో తన గ్రాఫ్ పెరిగిందని జగన్ భావిస్తున్నారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరికి వెళ్లినప్పుడు చివరకు తాను ప్రయాణించే హెలికాప్టర్ కూడా ధ్వంసమయింది. అలాగే తిరుపతిలో తొక్కిసలాట జరిగి మరణించినప్పుడు పార్టీ కార్యకర్తలు విపరీతంగా వచ్చారు. ఇక కడప తన సొంత జిల్లా కావడంతో ఈసారి తనకు ప్రజలు అండగా నిలబడతారని భావిస్తున్నారు. కర్నూలు జిల్లాకు వెళ్లినప్పుడు నంద్యాల ప్రాంతంలో కూడా జనం పోటెత్తారు. దీంతో రాయలసీమలో ఇక తనకు ఇబ్బంది లేదని, తిరిగి తన ఇమేజ్ బిల్డప్ అయిందని జగన్ పూర్తిగా విశ్వసిస్తున్నారు. తన పాలనకు, ప్రస్తుతకూటమి పాలనకు బేరీజు వేసుకున్న ప్రజలు క్రమంగా తనవైపునకు సీమలో తిరుగుతున్నారని భావిస్తున్నారు.

**పొదిలి, పల్నాడు పర్యటనలు సక్సెస్ కావడంతో**

ఇక ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనలో అనూహ్య స్పందన లభించింది. చివరకు పోలీసులకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ కూడా జరిగింది. జనం హెలికాప్టర్ ల్యాండ్ అయిన దగ్గరనుంచితిరిగి టేకాఫ్ అయ్యేంత వరకూ తన వెంటే ఉండటంతో ఆ జిల్లాపై కూడా భరోసా వచ్చింది. తెనాలి పర్యటనకు వెళ్లినప్పుడు కూడా నం పోటెత్తారు. తాజాగా పల్నాడు జిల్లాలో పర్యటన కూడా ఫుల్లు సక్సెస్ అయిందని వైసీపీ వర్గాలే కాదు అందరూ ఒప్పుకుంటున్నారు. రెంటపాళ్ల గ్రామానికి చేరుకోవాలంటే ఆరు గంటల సమయం పట్టిందంటే అడుగడుగునా జగన్ ను కార్యకర్తలు ఎలా కాళ్లకు అడ్డంపడ్డారన్నది అర్థం అవుతుంది. రాజధాని అమరావతి పక్కన ఉన్న గుంటూరు జిల్లాలో తన పర్యటన గ్రాండ్ సక్సెస్ కావడంతో ఇక జగన్ ఉత్తరాంధ్రతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించాల్సి ఉంది.

**బలహీనంగా ఉన్న...**

శ్రీకాకుళం, విశాఖపట్నంలో పార్టీ బలహీనంగా ఉందని జగన్ వివిధ నివేదికల ద్వారా తెప్పించుకుని దానిని సెట్ రైట్ చేసి అక్కడ బలమైన నాయకత్వాన్ని ఏర్పాటుచేసిన తర్వాత ఆ జిల్లాలకు వెళ్లాలన్న యోచనలో ఉన్నారని తెలిసింది. ఇక గెలుపునకు ఖచ్చితంగా అత్యధిక స్థానాలు సాధించాల్సిన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాల్లో కూడా జగన్ వివిధ దశల్లో పర్యటించిన తర్వాత పాదయాత్ర మొదలు పెట్టాలన్న యోచనలో ఉన్నారు. పాదయాత్ర ద్వారా అయితేనే తాను ప్రజల్లోకి సులువుగా వెళ్లగలనని, వారిని కలుసుకోవడంతో పాటు నేరుగా కనెక్ట్ అయి వారితో ఇంటరాక్ట్ అయితే వచ్చే ఫలితం అనుకూలంగా వస్తుందని జగన్ అంచనా వేస్తున్నారు.

**ఎక్కడెక్కడ లోపాలున్నదీ...**

దీంతో పాటు పార్టీలో ఎక్కడెక్కడ ఏ రకమైన లోపాలున్నాయన్నది కూడా గుర్తించేందుకు పాదయాత్ర ఉపయోగపడుతుందని జగన్ భావిస్తున్నారు. అయితే ప్రభుత్వంపై ఇంకా బాగా వ్యతిరేకత పెరిగిన తర్వాత మాత్రమే పాదయాత్ర చేపడితే మంచి ఊపు లభిస్తుందని ఆయన భావిస్తున్నారు. అందుకోసమే ముందుగా అన్ని జిల్లాల్లో పర్యటనలు చేసిన తర్వాత మంచి ముహూర్తం చూసుకుని 2027లో పాదయాత్ర మొదలుపెట్టి ఎన్నికల నాటికి పూర్తి చేయాలన్న ఆలోచనలో ఉన్నారని తెలిసింది. ఈసారి కూడా గతంలో మాదిరిగా తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న తర్వాతనే పాదయాత్ర ప్రారంభించాలని ఆయన భావిస్తున్నారు. పాదయాత్ర రోడ్ మ్యాప్ ఇంకా ఖరారు కాలేదు కానీ బహుశ ఈసారి ఇచ్ఛాపురం నుంచి ఇడుపులపాయ వరకూ జగన్ పాదయాత్ర చేస్తారన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. మరి పాదయాత్ర మరోసారి అధికారాన్ని తెచ్చిపెడుతుందా? లేదా? అన్నది మాత్రంచూడాల్సి ఉంది.

# నేరస్తులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది

- మొదటి పేజీ తరువాయి

తన పని తానూ చేస్తోందని అన్నారు చంద్రబాబు.చట్టాన్ని ఉల్లంఘించేవాళ్లను ఏమనాలి.. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని ప్రశ్నించారు చంద్రబాబు.

రౌడీయిజం, చట్టాన్ని ఉల్లంఘించేవాళ్లను హీరోలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని.. ఒకవైపు యోగాడే జరుగుతుంటే మరికొందరు రప్పా రప్పా అంటున్నారని అన్నారు. ఒకప్పుడు ఊళ్లలో గ్రామ దేవతలకు పొట్టేళ్లను బలి ఇచ్చేటప్పుడు రప్పా రప్పా అనేవారని అన్నారు చంద్రబాబు. ఇష్టానుసారంగా టెర్రరిజం క్రియేట్ చేస్తే ఊరుకోమని... ఒకప్పుడు నేరస్తులతో దూరంగా ఉండేవాళ్లం... ఇప్పుడు నేరస్తులతో కలిసి రాజకీయాలు చేయాల్సి వస్తోందని అన్నారు చంద్రబాబు. ఏపీలో ప్రతి ఒక్కరి ఆలోచన అమరావతిపైనే ఉందిబుధవారం ( జూన్ 18 ) సత్తెనపల్లిలో వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా జరిగిన ఘటనలను ఉద్దేశించి ఈమేరకు వ్యాఖ్యలు చేశారు చంద్రబాబు. సత్తెనపల్లిలో పర్యటనకు ప్రభుత్వం ఆంక్షలు విధించినప్పటికీ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున చేరుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ సందర్భంగా సింగయ్య అనే వృద్ధ రైతు కారు కింద పడి చనిపోవడం, తొక్కిసలాట ఘటనలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది.

# బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేశ్ భేటీ

బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టీబీఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ లో టోనీ బ్లెయిర్ ను మంత్రి లోకేశ్ కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. ఏపీ ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యావ్యవస్థలో ఏఐ టూల్స్ ను ఉపయోగించడానికి తమ సంస్థ అయిన టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టీబీఐ) ద్వారా సహకరించేందుకు టోనీ బ్లెయిర్ అంగీకరించారు. ఆ మేరకు విద్యారంగంలో అధునాతన సాంకేతికతను అమలుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఏపీ విద్యాశాఖ, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ) నడుమ 2024 డిసెంబర్ లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా టీబీఐ విజయవాడలో తమ ఎంబెడెడ్ బృందాన్ని మోహరించి రెండు ప్రధాన అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తోంది. అందులో 1. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో సంస్కరణలు 2. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపన. ఏపీ విద్యాశాఖ, టీబీఐ నడుమ ఒప్పందం తర్వాత ఏ మేరకు పురోగతి సాధించారనే అంశంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్, దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టీబీఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సలహా బోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్ ను మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా ఆహ్వానించారు. నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్టులో విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్ కు టీబీఐ భాగస్వామిగా ఉంటుందని టోనీ బ్లెయిర్ అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగన్... 'యోగాంధ్ర'లో పాల్గొని ఫ్రస్టేషన్ తగ్గించుకో

పులివెందుల శాసనసభ్యుడు జగన్ రెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేదని, ఆయన గంజాయి బ్యాచ్, ఉన్మాదులు, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లతో సమావేశమవుతున్నారని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు %డ% రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటే జగన్ రెడ్డిలో ఉన్న ఫ్రస్టేషన్ కొంతైనా తగ్గుతుందని ఆయన హితవు పలికారు.

అల్లర్లు సృష్టించడం మానుకుని యోగాసనాలు వేస్తే మానసిక పరిస్థితి మెరుగుపడుతుందని మంత్రి సూచించారు. ఫ్రస్టేషన్‌లో జగన్ రెడ్డి ఏది పడితే అది మాట్లాడుతున్నారని, "చంపేస్తాం, నరికేస్తాం" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీలోని కొందరు సైకోల చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి, చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని అనగాని ఆరోపించారు. నెలకు ఒకరోజు ప్రజల్లోకి వచ్చి నానా బీభత్సం సృష్టించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. తెనాలికి వెళ్లి గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడం, ఏడాది క్రితం చనిపోయిన వారిని ఇప్పుడు పరామర్శించడం వంటి పనులు చేస్తున్నారని, ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. తన వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడి మరణిస్తున్నా పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

ఎర్రగడ్డ పిచ్చి ఆసుపత్రిలో ఉండే రోగులకు ఉండే లక్షణాలన్నీ జగన్‌లో కనిపిస్తున్నాయని అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పుతో జగన్ రెడ్డి మానసిక స్థితి దెబ్బతిన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో యావత్ ప్రపంచం మన వైపు చూసేలా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వైజాగ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నామని మంత్రి గుర్తుచేశారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా మించిపోయింది లేదని, వెంటనే యోగాంధ్రలో పాల్గొంటే ఆయన అసహనం కాస్తయినా తగ్గి, ఇలాంటి పిచ్చి చేష్టలు మానుకుంటారని ఆశిస్తున్నట్లు అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# ఏపీ లాసెట్ ఫలితాలు విడుదల... ఉత్తీర్ణులకు మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు

**ఏపీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2025 ఫలితాలు విడుదల**

**ఫలితాలను ప్రకటించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**

**మొత్తం 95 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత**

**లాసెట్‌లో బాలికలే టాపర్లుగా నిలిచారని మంత్రి వెల్లడి**



ఆంధ్రప్రదేశ్‌లో న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ లాసెట్-2025, ఏపీ పీజీఎల్‌సెట్-2025 ఫలితాలు గురువారం మధ్యాహ్నం విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. విద్యార్థులు తమ ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఈ ఏడాది లాసెట్ పరీక్షల్లో మొత్తం 95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మంత్రి నారా లోకేశ్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఈ పరీక్షలకు మొత్తం 27,253 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 20,826 మంది అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. మరోసారి బాలికలే టాపర్లుగా నిలిచి తమ ప్రతిభను చాటారని మంత్రి ప్రశంసించారు. పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్రంలోని న్యాయ కళాశాలల్లో మూడేళ్ల, ఐదేళ్ల ఎల్ఎల్‌బీతో పాటు పీజీ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీన ఏపీ లాసెట్-2025 పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన విషయం విదితమే.

పరీక్ష రాసిన అభ్యర్థులు తమ ఫలితాలను cets.apsche.ap.gov.in/LAWCET/ అనే అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. హోమ్ పేజీలో కనిపించే లాసెట్ ఫలితాల లింక్‌పై క్లిక్ చేసి, తమ రిజిస్ట్రేషన్ నంబర్, లాసెట్ హాల్‌టికెట్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయడం ద్వారా ర్యాంక్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అడ్మిషన్ల ప్రక్రియలో ఈ ర్యాంక్ కార్డు చాలా కీలకమైనది కాబట్టి దీన్ని భద్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

అంతేకాకుండా, ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మనమిత్ర' వాట్సాప్ సర్వీస్ ద్వారా కూడా ఫలితాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఇందుకోసం 9552300009 అనే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్‌కు '%ఎఱ%' అని మెసేజ్ పంపి, ఆ తర్వాత 'విద్యా సేవలు' ఆప్షన్‌ను ఎంచుకుని, 'ఏపీ లాసెట్ ఫలితాలు-2025' పై క్లిక్ చేయడం ద్వారా ర్యాంక్ కార్డును పొందవచ్చు.లాసెట్ పరీక్షలో సాధించిన ర్యాంకులు, రిజర్వేషన్ల ఆధారంగా అభ్యర్థులకు కళాశాలల్లో సీట్లను కేటాయిస్తారు. ఫలితాలు వెలువడిన నేపథ్యంలో, ఉన్నత విద్యామండలి త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రకటించనుంది. దీని ద్వారా దశలవారీగా సీట్ల కేటాయింపు ప్రక్రియ జరుగుతుంది.

# జగన్ పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసిన షర్మిల

తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. బెట్టింగ్ లకు పాల్పడి ఆత్మహత్య చేసుకున్న వాళ్ల కుటుంబాలను పరామర్శిస్తారా? అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. బెట్టింగ్ లకు పాల్పడి, ఆత్మహత్య చేసుకున్న వాళ్లకు విగ్రహాలు కట్టడమేంటని ప్రశ్నించారు. జగన్ నిన్నటి పర్యటన కారణంగా ఇద్దరు వ్యక్తులు చనిపోయారని... వీరి మరణాలకు కారణమెవరని ప్రశ్నించారు. బల ప్రదర్శనలు చేసి ప్రాణాలు తీసే హక్కు ఎవరిచ్చారని మండిపడ్డారు. ఈ ఘటనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ చేయాల్సింది బలప్రదర్శనలు కాదని... ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని హితవు పలికారు.

# షర్మిల ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై తొలిసారి స్పందించిన జగన్



తెలంగాణలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనూ రాజకీయ వేడిని రాజేస్తోంది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన ఆరోపణలు ఈ వివాదాన్ని మరింత తీవ్రతరం చేశాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది వాస్తవమేనని, ఆ సమాచారాన్ని కేసీఆర్, జగన్ పంచుకున్నారని షర్మిల ఆరోపించారు. తన ఫోన్‌తో పాటు, తన భర్త ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఆరోపణలపై జగన్ తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో తొలిసారిగా స్పందించారు. షర్మిల ఫోన్ ను ట్యాపింగ్ చేశారో లేదో తనకు తెలియదని ఆయన అన్నారు. గతంలో షర్మిల తెలంగాణ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారని చెప్పారు. తనకు తెలంగాణ వ్యవహారాలతో సంబంధం లేదని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ తో తనకు సంబంధం లేదని చెప్పారు.



## డాక్టర్ కంచర్ల రామయ్య మృతి తీరని లోటు

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, జూన్ 19**

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ స్థాపకులు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కంచర్ల రామయ్య మృతి పట్ల కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డాక్టర్ రామయ్య తన వృత్తి జీవితాన్ని ఒక సాధారణ దినపత్రిక విలేఖరి గా ప్రారంభించి, అంచలంచలుగా ఎదుగుతూ విద్యారంగంలో తనదైన ముద్ర వేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని స్థాపించి, దశాబ్దాల పాటు విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించారు. ఆయన సేవలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రశంసించారు. డాక్టర్ రామయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే ప్రార్థించారు.

పెన్ పవర్ ప్రకాశం

# నాటుసారా రహిత జిల్లాగా ప్రకాశం

## - అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందనలు







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 19**

ప్రకాశం జిల్లా ను నాటుసారా రహిత జిల్లాగా నేడు ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని, దీనికి కృషి చేసిన సంబంధిత శాఖల అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం ఒంగోలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం నవోదయం 2.0 పై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్. దామోదర్ తో కలిసి జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ను నాటుసారా రహిత జిల్లాగా ప్రకటిస్తూ డిక్లరేషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఫిబ్రవరి 19న రాష్ట్ర స్థాయి నవోదయం 2.0 కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించుకుని ప్రకాశం జిల్లాను నాటు సారా రహిత జిల్లా గా మార్చేందుకు సంకల్పం తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖల అధికారుల సహకారంతో ఈ నాలుగు నెలల కాలంలో జిల్లాలో నాటు సారా తయారిదారులను, వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని వారిలో అవగాహన కల్పించడం, నాటుసారా యూనిట్స్ ను నిర్మూలన చేయడం వంటి చర్యలు తీసుకోవడం వలన ఈ రోజు ప్రకాశం జిల్లా ను నాటు సారా రహిత జిల్లా గా ప్రకటించడానికి అవకాశం కలిగిందని, దీనికి కృషి చేసిన సంబంధిత శాఖల అధికారులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఒక సారి ప్రకాశం జిల్లా ను నాటు సారా రహిత జిల్లా గా ప్రకటించిన తరువాత, జిల్లా లో ఎక్కడా నాటు సారా తయారీ, వినియోగం జరగకుండా నిరంతరం మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఐడి లిక్కర్ పీడిత గ్రామాల జాబితాను 8 మండలాల్లో ఎ.బి.సి. కేటగిరి లుగా విభజించడం జరిగిందని, ఎ కేటగిరిలో 2 గ్రామాలు, బి కేటగిరిలో 27 గ్రామాలు, సి కేటగిరిలో 6 గ్రామాలను మొత్తం 35 గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో నాటుసారాను నిర్మూలించి ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా పనిచేయాలన్నారు. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించే సంబంధిత రాయితీలను, పథకాలను వారికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా నెక్ట్ జనరేషన్ ఈ వృత్తిలో కొనసాగకుండా జిల్లాలో నాటుసారా తయారీ, సరఫరాను పూర్తిగా నిరోధించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా లో నాటుసారాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసు శాఖ క్షేత్రస్థాయిలో పూర్తి సహకారం అందిస్తుందని, నేడు ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో డ్రోన్స్ అందుబాటులో వున్నాయని, ముఖ్యంగా మనుషులు వెళ్ళలేని ప్రదేశాల్లో డ్రోన్స్ సహకారంతో వారిని గుర్తించి నాటుసారాను అరికట్టుటకు అవకాసం ఉంటుందని, దీనికి తమ శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఎస్.పి తెలిపారు. అనంతరం నవోదయం 2.0 పై అవగాహన కలిగించే కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ హేమంత్ నాగరాజు, అసిస్టెంట్ కమీషనర్ దయాసాగర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం, డిఆర్డిఎ పిడి నారాయణ, జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ సిఐలు, ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభల
# కరపత్రాల పంపిణీ

### పేదలు సామాన్యుల కోసం స్థాపించిన పార్టీ సిపిఐ
### మండల కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 19**

పేదలు, కూలీలు, రైతులు సాధారణ ప్రజలకు హక్కుల కోసం 1925లో స్థాపించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని మండల ప్రధాన కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో దర్శి నియోజక వర్గంలో జూన్ 21,22,23, తేదీలలో 17వ జరగనున్న మహాసభల ప్రచారంలో భాగముగా చంద్రశేఖరపురం పట్టణంలోని ఎస్టి కాలనీల ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి యస్ కే వై పెద మస్తాను మాట్లడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ కార్మికుల భూమి భుక్తి వసతి వంటి మౌలిక అవసరాలను సాధించేందుకు సామాన్య ప్రజలతో కలిసి ఉద్యమించి, వ్యవసాయ కార్మికులకు భూమి పంపిణీ, భూసంస్కరణలు, కూలి పని వారికి కనీస వేతనం వంటి అంశాలపై సిపిఐ పార్టీ గట్టిగా అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేసారు మండలంలోని అనేక గ్రామాల్లో ఎంతో కాలం నుండి పేదల కలలుగా మిగిలిపోయిన సొంత ఇల్లు కలను నెరవేర్చేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని కోరారు అనేక మంది ప్రజలు ఇల్లు లేక ఒకే ఇంట్లో ఎక్కువ కుటుంబాలు ఉండటంవల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని, పేదలు ఇంటి స్థలాల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని, కొంతమందికి స్థలాలు ఉన్న పట్టాలు ఇవ్వలేదని, అనేక కుటుంబాలు ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉండి అద్దె చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణంలో 2 సెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలాలు అర్హులైన పేదలకు ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలమైన ప్వటికీ ఇంటి స్థలాలు మంజూరు చేయకపోవడంతో ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం పేద ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు ప్రభుత్వం ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే స్థలాల కేటాయింపు ప్రక్రియను ప్రారంభించాలని కోరారు ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి దర్శి లో నిర్వహించే జిల్లాస్థాయి మహాసభల గురించి వివరించారు. ప్రజలు మద్దతు ఇచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సహయ కార్యదర్శులు గువ్వల నరసింహులు, యస్ కె మౌలాలి, యన్ నారయణ,యన్ రాములు వెంకటస్వామి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# బల్లికురవ లో ట్రాఫిక్ పద్మవ్యూహం

- రోడ్డుకు ఇరువైపుల ఆటోలు
- భారీ వాహనాల రాకపోకలతో నిత్యం ప్రయాణికులకు నరకం
- ప్రజల కష్టాలు తీరేదెన్నడో



**బల్లికురవ పెన్ పవర్, జూన్ 19**

మండల కేంద్రమైన బల్లికురవ లో ట్రాఫిక్ పద్మవ్యూహంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. స్థానిక మండలంలోని బల్లికురవ మల్లయ్య పాలెం చెన్నుపల్లి నక్కబొక్కలపాడు నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ జటిలమవుతోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పట్టణంలో వాహనాలు రద్దీ అధికంగా ఉండటంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే బల్లికురవ పట్టణం ప్రధాన రహదారి మీదుగా భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. నాలుగు రోడ్ల కూడలిలో నాలుగు వైపులా ఆటోలు నిలపడం, భారీ వాహనాల రాకపోకలతో సాధారణ ప్రజానీకం వెతలు చెప్ప నలవి కానిది. భారీ వాహనాలు వస్తూ సైడ్ ఇవ్వవలసిందిగా ఆటోలకు సైరన్ చేస్తూ వస్తున్నా ఆటోలు ఇంచుకైన కదలకపోవటం ఒకవంతు అయితే భారీ వాహనాలు చేస్తున్న సైరన్ మూతలతో ప్రయాణికులు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇది నేటి సమస్య కాదు ఎన్నాళ్ళుగా ఉన్నా పోలీసు, రెవెన్యూ శాఖలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో సమస్య రోజురోజుకు జటలమైపోతుందని ప్రజలు అంటున్నారు. మండల కేంద్రానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రయాణికులు వ్యాపారులు, విద్యార్థులు, భయం భయంగా బిక్కుబిక్కు మంటూ నాలుగు రోడ్ల కూడలి దాటవలసి వస్తుంది. ఇప్పటికైనా పోలీస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది బల్లికురవ ట్రాఫిక్ పై దృష్టి సారించి ట్రాఫిక్ పద్మవ్యూహం నుంచి ప్రయాణికులను ప్రజలను కాపాడావలసిందిగా కోరుతున్నారు. నాలుగు రోడ్ల కూడలిలో ఎలాంటి ఆటోలు నిలుపుదల చేయకుండా వారికి ప్రత్యేకంగా ఆటో స్టాండ్ ఏర్పాటు చేయవలసిందిగా వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు స్థానిక ప్రజానీకం కోరుతున్నారు.

## మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి
# మూడు సంవత్సరాలు జైలు శిక్ష, 5000 జరిమానా

### నిందితునికి శిక్ష ,జరిమానా విధించిన ఒంగోలు ఫోక్సో కోర్టు
### కొమరోలు మండలం గోపానిపల్లె గ్రామంలో 2020 మే 31న జరిగిన సంఘటన పై తీర్పు వెలువరించిన కోర్టు

**కొమరోలు పెన్ పవర్ జూన్ 19**

కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపానిపల్లె గ్రామంలో 2020 మే 31వ తేదీన మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులోని నిందితుడు మాధవరావుకు ఒంగోలు పోక్సో కోర్టు మూడు సంవత్సరాలు జైలు శిక్ష ,ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెలువరించారని కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు. కొమరోలు మండలం గోపానిపల్లె గ్రామంలో అదే గ్రామంలో తల్లిదండ్రులతో కలసి నివాసం ఉంటున్న ఏడో తరగతి చదువుతున్న మైనర్ బాలిక కు మాయ మాటలు చెప్పి అదే గ్రామానికి చెందిన మాధవరావు అనే వ్యక్తి ఆ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో ఆ బాలికను సిమెంట్ మోసే గోళం మిద్దెపై ఉన్నదని, దాన్ని తెచ్చి ఇవ్వాలని మాధవరావు కోరాడు. ఆ మేరకు మైనర్ బాలిక మిద్దె పైకి వెళ్ళగా వెనుకగా వెళ్లిన మాధవరావు ఆ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆ మేరకు మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఏఎస్ఐ గోపాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ తర్వాత కొమరోలు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వి సాంబశివరావు సదరు కేసు సమగ్ర దర్యాప్తు చేసి ఆ కేసులోని ప్రధాన నిందితుడు మాధవరావును అరెస్టు చేసి రిమాండ్ కు పంపి ,కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం సమయానుసారంగా సాక్షులను కోర్టు లో హాజరు పరచగా, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. జిల్లా పోలీస్ సూపరిండెంట్ ఏ ఆర్ దామోదర్ మార్గదర్శకత్వంలో ప్రత్యేక ఫోక్సో మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్షదారులతో నింతుడు మాధవరావు పై పలు సెక్షన్ల కింద నేర నిరూపణ కావడంతో ఈ నెల 19వ తేదీ గురువారం ఒంగోలులోని ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కే శైలజ నిందితుడు మాధవరావుకు మూడు సంవత్సరాల జైలు శిక్ష తోపాటు 5000 రూపాయల జరిమానాను విధిస్తూ తీర్పు చెప్పారు. సదరు కేసులోని ముద్దాయికి శిక్ష పడడంతో అందుకు కృషిచేసిన అప్పటి కొమరోలు ఎస్సై సాంబశివరావును, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావును, కోర్టు లైజన్ ఏఎస్ఐ ఈ,వి స్వామి, కానిస్టేబుల్ ఎల్లమంద , కొమరోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అట్లా సుబ్బారెడ్డి లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారని ఎస్సై తెలిపారు. మైనర్ బాలికలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు ,వేధింపులకు పాల్పడేవారు ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టం నుంచి తప్పించుకోలేరని, వివరిస్తూ పోక్సో కోర్టు లో సవర్ధవంతమైన ట్రయల్ మానిటరింగ్ ద్వారా నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ స్పష్టం చేసినట్లుగా ఎస్ఐ తెలిపారు. కాగా శిక్ష జరిమానా పడిన మాధవరావు అప్పీలు చేయగా, మాధవరావుకు బెయిల్ మం జూరు చేశారని పోలీసులు తెలిపారు.

## దర్శిలో జరుగు సిపిఐ జిల్లా మహాసభలును
# జయప్రదం చేయాలి



**పొమూరు, పెన్ పవర్, జూన్19.**

ఈనెల 21 22 23 తేదీలలో దర్శి పట్టణంలో జరుగు ప్రకాశం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గుజ్జుల ఎల్లమందరెడ్డి భవన్ లో జిల్లా మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోతల ప్రభాకర్ మాట్లాడుతూ వెనుక పడ్డ ప్రకాశం జిల్లా కు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పరసాలన్నారు. కనిగిరి నిమ్జ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ప్రత్యక్షంగా పరోక్షముగా ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలను కల్పించాలన్నారు. పశ్చిమ ప్రాంతం సాగుకు, త్రాగుకు నీరు లేక నిత్యం కరువు తో పండించిన గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల ఊబిలో చిక్కుకొని వ్యవసాయం వదులుకొని కూలిపనులకు దూరప్రాంతాలకు వలసలుపోతున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ఎన్నికల వాగ్దానంగా మిగిలిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు మొదలు పెట్టి పూర్తి చేసి నీరు ఇస్తామన్ననారు. ఇంత వరకు దాని ఊసే లేదు బడ్జెట్ లో 4వేల కోట్లు కేటాయించి పనులు పూర్తి చేయాలని సిపిఐ పార్టీ అనేక ఉద్యమాలు చేసి ప్రభుత్వానికి తెలిపిన ఆలోచించకుండా కాలాయపనచేస్తూన్నారని విమర్శించారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టుపార్టీ జిల్లా మహాసభలలో జిల్లా సమస్యలను చర్చించి తదుపరి ఉద్యమాలకు రూప కల్పన చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమములో వజ్రాల సుబ్బారావు, సహాయక కార్యదర్శి సూరిబాబు, ప్రసాద్, మహేష్, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోవిలంపాడు పాఠశాల విద్యార్థులకు ఆర్ కె వలి స్టడీ మెటీరియల్ పంపిణీ




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 19**

చంద్రశేఖరపురం మండలం లోని కోవిలంపాడు ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన దివంగత హిందీ ఉపాధ్యాయులు ఆర్. ఖాజావలి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ కె వలి ఉచితముగా నోటుపుస్తకాలు, పెన్నులు, స్టడీ మెటీరియల్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ చదువు ద్వారా భవిష్యత్తును మెరుగుపరుచుకోవలని, విద్యే జీవితం మారుస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై దృష్టి పెట్టాలని ఆకాక్షించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము విద్యార్థులకు మెటీరియల్ ను ఉచిత ముగా పంపిణీ చేస్తున్న ఆర్ కె వలి ని అభినందనలు తెలిపారు విద్యార్థుల జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే క్రమశిక్షణ, కష్టపడే మనస్తత్వం, లక్ష్య స్పష్టత తో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చునని, విద్యార్థులు తమ లక్ష్యాలను తెలుసుకొని ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం విద్యార్థుల విజయానికి కీలకమని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆర్ కె వలి ని అభినందించారు. ఆర్కే వలి పంపిన చేసిన మెటీరియల్ లో నోట్స్ వర్క్ బుక్స్, పెన్నులు స్టడీ మెటీరియల్ అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ కె వలి కుటుంబ సభ్యులు, కోవిలంపాడు ఉప సర్పంచ్ తీకెనం బాబురావు, విద్యా కమిటీ చైర్మన్ చందలూరి బాల కాశయ్య, ఆర్ఎంపీ వైద్యులు డోలా శేషు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ డోలా తిరుపతయ్య, షాలిమ్, డోల నారాయణ, మహబూబ్ బాషా, పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జెవివి జిల్లా మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 19**

ప్రకాశంజిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు కనిగిరి నియోజకవర్గం పామూరులో ఈనెల 22వ తేదీన జరగనున్నట్లు జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష అన్నారు. ఈసందర్భంగా కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గోడ పత్రిక ను కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డా. వెంకటసుబ్బయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక 37 సంవత్సరాల నుంచి ఆరోగ్య రంగంలో, విద్యారంగంలో, సైన్స్ రంగంలో విశేష సేవలు అందించిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో డా. తిరుపతి రెడ్డి, డా. పెరుగు మురళీకృష్ణ, డా. ఆయేషా, డా. కెటిసి పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వివరాలతో ఐడిఆర్ఎన్ పోర్టల్



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 19**

విపత్తులను సమర్థముగా ఎదుర్కొనేలా అవసరమైన సమాచారంతో ప్రత్యేకంగా ఐ.డి.ఆర్.ఎన్ ( ఇండియన్ డిజాస్టర్ రిసోర్స్ నెట్వర్క్ ) పోర్టల్ ను రూపొందించినట్లు కేంద్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ వెబ్సైటుకు సంబంధించి గురువారం అన్ని జిల్లాల విపత్తుల నిర్వహణ అధికారులతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించింది. ప్రకాశం భవనం నుంచి డిఆర్ఓ బి.చిన ఓబులేసు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. విపత్తుల సమయంలో వివిధ రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం కోసం ఈ వెబ్ సైట్ ను రూపొందించినట్లు కేంద్ర అధికారులు తెలిపారు. విపత్తుల నిర్వహణ విధులతో సంబంధం ఉన్న అన్ని శాఖల అధికారులు తమ వద్ద ఉన్న పరికరాలు, మానవ వనరుల వివరాలను ఈ వెబ్ సైట్ లో పొందుపరచాలని వారు సూచించారు.

## ఐటిఐలో ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 19**

2025 – 26 3వ సంవత్సరానికి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (బాలికలు), ఒంగోలు నందు 2 వ విడత ప్రవేశాల కొరకు ఆన్ లైన్ ద్వారా (వెబ్ సైట్) దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఒంగోలు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (బాలికలు) ప్రిన్సిపాల్ ఎ. రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేసారు. అర్హులైన అభ్యర్థులు ఐటిఐ.ఎన్ఐసి.ఇన్ వెబ్ సైట్ ద్వారా తమ దరఖాస్తులను జూలై 15వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రింటు కాపీని డౌన్ లోడ్ చేసుకోవాలని తెలియజేసారు. జూలై 17న మధ్యాహ్నం గం 1.00 నాడు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (బాలికలు), గుంటూరు రోడ్డు, ఒంగోలు నందు సర్టిఫికేట్ ధృవీకరణకు హాజరు కావాలని తెలిపారు. కౌన్సిలింగ్ జూలై 21 నుండి ప్రారంభమవుతుందని, కౌన్సిలింగ్ కు హాజరయ్యి అడ్మిషన్ పొందవచ్చని తెలియజేసారు. అడ్మిషన్ సమయంలో అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్ లను కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని తెలియజేశారు. పూర్తి వివరములకు సెల్ నెంబర్ 9603041678, 8977711292 కు లేదా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (బాలికలు), ఒంగోలు ఆఫీసు పని వేళల యందు సంప్రదించాలని తెలియజేశారు.

## కంచర్ల రామయ్య (ఈనాడు రామయ్య) మృతి బాధాకరం

### – మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 19**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్ట్ కంచర్ల రామయ్య మృతి బాధాకరం అని రాష్ట్ర మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. రామయ్య ఈనాడు విలేకరిగా పత్రికా రంగంలో మంచి పేరు పొందారని, కందుకూరులో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజి నెలకొల్పి ప్రకాశం జిల్లా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అతి తక్కువవే ఇంజనీరింగ్ విద్యను అందించారని అన్నారు. రామయ్య వివిధ రంగాల ద్వారా అందించిన సేవలు చిరస్మరణీయం అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బదిలీ టీచర్ల జీతాలు ఆలస్యం చేయవద్దు...

### మండల శాఖ




**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 19**

బదిలీ పొందిన ఉపాధ్యాయుల జీతాలు ఆలస్యం కాకుండా నూతన కేడర్ స్ట్రెంగ్త్ వివరాలు వెంటనే అప్డేట్ చేసి జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ చంద్రశేఖరపురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జె ఎస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ కోరారు. ఈ రోజు సాయంత్రం సి యస్ పురం మెయిన్ స్కూల్ లో ఏ పి టి ఎఫ్ సమావేశం తోట శ్రీనివాసులు అధ్యక్షత న జరిగినది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ లో న్యాయం కోసం పోరాడిన సంఘం ఏపీటీఎఫ్ అని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 9 రకాల పాఠశాలల విధానాన్ని ఉపసంహరించుకోవాలని, నూతన పి ఆర్ సి నీ వెంటనే నియమించి, 30% మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు తోట శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి జె ఎస్ ఆనంద్ బాబు మాట్లాడుతూ సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ వారికి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలని, హై స్కూల్స్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఖాళీగా ఉన్న 813 ఎస్ జి టి పోస్టుల భర్తీకి ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న మూడు డి ఏ లు ప్రకటించాలని, ఉపాధ్యాయులకు రావలసిన అరియర్స్ చెల్లించాలని, పెన్షనర్ లకు సంబంధించిన గ్రాట్యుటీ, లీవ్ ఎన్కాష్మెంట్, జి ఎల్ స్ బిల్లులు వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు యస్ యం షరీఫ్, మండల ఏపీటీఎఫ్ నాయకులు బత్తుల రవీంద్ర, కె రామ సుబ్బారావు, డి సుబ్బరాయుడు, ఏ సాయి కుమార్,డి పున్నమ్మ, సి.హెచ్. సునీతదేవి,హమ్మద్ , కె చెన్నయ్య, ఎలికా శ్రీనివాసులు, యస్ వహీద్, జి వి సురేష్ , బి శ్రీనివాసులు, సి.హెచ్. చంద్ర శేఖర్, యం రామయ్య, యన్ గాంధీ, పెంచల నరసయ్య, మధు బాబు, దండే శ్రీనివాసులు, జె మస్తాన్ వలి , గాలి రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం

### – విజయవంతానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలి
### – జిల్లా కలెక్టర్‌కు సియం చంద్రబాబు ఆదేశం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 19**

ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ కార్యక్రమం విజయవంతగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా యోగాంధ్ర కార్యక్రమం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, డిఆర్ఓ చిన ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, కిరణ్ కుమార్, డిఆర్డీఏ, మెప్మా పిడి లు నారాయణ, శ్రీహరి, బీసీ కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, పశు సంవర్ధక శాఖ జెడి రవి కుమార్, ఆర్ఐఓ సైమన్ విక్టర్, ఆయుష్ అధికారులు డా.భీమ్ నాథ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఈ వీడియో కాన్ఫెరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులతో మాట్లాడుతూ, ఈ నెల 21న జిల్లాలో జరిగే అంతర్జాతీయ యోగ కార్యక్రమంనకు సంబంధించి అన్నీ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు నిర్దేశించిన విధంగా యోగ ప్రదేశాల రిజిస్ట్రేషన్, ఇంచార్జీల మ్యాపింగ్ ప్రక్రియను వంద శాతం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

## పొగాకు రైతుల సమస్యల్ని పరిష్కరించండి సారూ!

### రాష్ట్ర వ్యవసాయ మంత్రికి డాక్టర్ ఇమాంస వినతి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 19**

రాష్ట్రంలోని పొగాకు రైతుల సమస్యల్ని పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కే అచ్చం నాయుడు ను పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస కోరారు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ ఇమాంస బాపట్లలోని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ను కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందించారు ఈ ఏడాది అధిక పెట్టుబడులు పెట్టి పండించిన పొగాకుకు గిట్టుబాటు ధరలు రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు స్పందించిన వ్యవసాయ మంత్రి అచ్చం నాయుడు పొగాకు రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు తమ ప్రభుత్వం రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు దీంతో డాక్టర్ ఇమాంస మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇమాం సా తోపాటు కొండాయపాలెం సర్పంచ్ ఎస్ సుబ్బారావు కూడా ఉన్నారు.

## 20వ తేదీన కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

### ప్రజా ప్రతినిధులు ,అధికారులు హాజరు కావాలని విజ్ఞప్తి
### కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు



**కొమరోలు పెన్ పవర్ జూన్ 19**

కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు నిర్వహిస్తున్నట్లుగా కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు తెలిపారు. సమావేశం కొమరోలు మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో మండలాధ్యక్షురాలు కామూరి అమూల్య అధ్యక్షతన నిర్వహించబడుతుందని చెప్పారు. సమావేశంలో తాగునీరు, సాగునీరు పారిశుద్ధ్యం, విద్యుత్తు ,విద్యా, వైద్యం మహిళా సంక్షేమం ,పశుసంవర్ధక శాఖ తదితర అన్ని శాఖల కు సంబంధించిన అంశాలపై సమీక్ష ఉంటుందని, కావున సంబంధిత అధికారులు తమకు శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. అలాగే మండలంలోని ప్రజాప్రతినిధులు కూడా సమావేశానికి హాజరై ప్రజా సమస్యలపై జరిగే చర్చలో పాల్గొని తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వాలని డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు కోరారు.

## భారత్ బంగారు భవిష్యత్తు

### –రాహుల్ గాంధీ ప్రధానితో సాధ్యం
### – కాంగ్రెస్ పార్టీ నేత బి.ఆర్ గౌస్




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 19**

జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరిస్తేనే భారతదేశం బంగారు భవిష్యత్తు సాధ్యం అవుతుందని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ అబ్దుల్ రౌఫ్, షేక్ ఇమామ్ ల ఆధ్వర్యంలో స్థానిక ఇస్లాంపేట గోరంట్ల మల్టీప్లెక్స్ జంక్షన్లో ఏర్పాటుచేసిన పుట్టిన రోజు కేక్ ను గౌస్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడియన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ సుభాన్, దండుప్రోలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమాల ఏర్పాట్లకు సన్నాహ సమావేశం

## అవగాహన కల్పించిన డి ఎల్ డి ఓ శ్రీనివాసులు రెడ్డి

**చంద్రశేఖరపురం, పెన్ పవర్, జూన్ 19**

రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సచివాలయాల పరిధిలో ఏర్పాటుచేసిన 135 యోగ కేంద్రాల్లో కార్యక్రమాలను నిర్వహించాలని కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి మండల ప్రత్యేక అధికారి కె. శ్రీనివాసులు రెడ్డి తెలిపారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి, వెలుగు సిబ్బందికి, ప్రధానోపాధ్యాయులకు యోగ కేంద్రాలలో ఏర్పాట్లకు సన్నాహ సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డి ఎల్ డి ఓ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సచివాలయ పరిధిలోని అన్ని గ్రామాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ముందస్తుగా అవసరమైన మ్యాట్స్ మరియు వనరులు సమకూర్చుకోవాలని, వేదికల వద్ద శుద్ధి చేసిన మంచినీటిని అందుబాటులో ఉంచాలని అవసరమైన వాటర్ క్యాన్లు, గ్లాసులు ఏర్పాట్లను పకడ్బందీగా సిద్ధంగా ఉంచాలని సూచించారు యోగా దినోత్సవం ఆరోగ్యకరంగా సజావుగా నిర్వహించేందుకు ప్రతి చిన్న





విషయాన్ని గమనిస్తూ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు యోగా కేంద్రాలలో మ్యానోరేటర్ గా బాధ్యతలు స్వీకరించిన అధికారులు ప్రజలకు యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఆరోగ్యవంతమైన జీవనానికి యోగ ఎంత అవసరమో వివరిస్తూ, సచివాలయాల పరిధిలోని గ్రామస్తులందరూ పాల్గొనేటట్లు అవగాహన కల్పించుటకు ప్రకటనల ద్వారా మరియు మైకు ప్రకటనల ద్వారా విస్తృతముగా ప్రసారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు జూన్ 21న నిర్వహించే ఈ కార్యక్రమమునకు ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా చూడాలని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఉదయముననే 6 గంటల లోపు వచ్చేటట్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, ఎంఈఓ జె. ప్రసాద్ రావు, ఏపియం యం. లక్ష్మీనారాయణ, ఏపీవో బి శ్రీనివాస్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, వెలుగు సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 22 మందికి జరిమానా

## – ట్రాఫిక్ సిఐ పాండురంగారావు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 19**

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 22 మందిని ఒంగోలు ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. వాహన తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా 22 మంది మద్యం సేవించి వాహనాలు నలుపుతున్నట్లు గుర్తించారు. గురువారం వారిని కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ పాండురంగారావు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని,హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని సిఐ సూచించారు.

# కంచర్ల రామయ్య మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



**రిపోర్టర్ ఇంకొల్లు, పెన్ పవర్ జూన్ 19**

సీనియర్ జర్నలిస్ట్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు లోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.విద్యాభివృద్ధికి సమాజాభివృద్ధికి, రామయ్య కృషి మరువలేనిదన్నారు. వివిధ దినపత్రికల్లో సీనియర్ జర్నలిస్టుగా పనిచేసిన రామయ్య పలు సమస్యలపై తన కలం ద్వారా ప్రజల గళాన్ని వినిపించారన్నారు. ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఎందరి నో జర్నలిస్టులు గా తీర్చిదిద్ది, యూనియన్ లో కూడా క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. రామయ్య మృతి ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని, పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# ఉపసభాపతి రఘురామకృష్ణం రాజును మర్యాదపూర్వకంగా కలిసిన దారపనేని.



**పామూరు, పెన్ పవర్,జూన్19**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజును గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దారపనేని రఘురామకృష్ణం రాజు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విజయవాడలోని తన స్వగృహంలో అల్పాహార విందుకు హాజరుకావాలని ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు తప్పకుండా వస్తానని తెలిపారని దారపనేని పేర్కొన్నారు.

# నేడు రెవిన్యూ దినోత్సవ వేడుకలు

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 19**

జిల్లా రెవిన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవం వేడుకలు శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో నిర్వహించనునట్లు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిన్నిక మధుసూదన్ రావు,ఆర్. వాసు ఒక ప్రకటనలో తెలియజేశారు. ముందుగా రెవెన్యూ ఉద్యోగులతో కలిసి అసోసియేషన్ బిల్డింగ్ వద్ద నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. స్పందన హాల్లో జరిగే కార్యక్రమానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. రిటైర్డ్ , సీనియర్ రెవెన్యూ ఉద్యోగులను సన్మాన కార్యక్రమం ఉంటుందని వారు తెలియజేశారు.

# పెండింగ్ కమిటీలు పూర్తి చేయండి:ఎండి ఫిరోజ్







**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 19**

నియోజకవర్గంలో పార్టీకి సంబంధించిన పెండింగ్ కమిటీలు ఉంటే వెంటనే పూర్తి చేయాలని మార్కాపురం నియోజకవర్గ సంస్థగత కమిటీ పరిశీలకులు ఎండి ఫిరోజ్ తెలిపారు. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తనయుడు ఎండి ఫిరోజ్ గురువారం స్థానిక జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయమునలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కమిటీలలో అన్ని వర్గాల సమన్యాయం జరిగేలా కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంచర్ల రామయ్య మృతికి సిపిఎం సంతాపం

**కందుకూరు పెన్ పవర్, జూన్ 19**



ఈనాడు రామయ్య, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ అధినేత, ఎంతోమంది విద్యార్థులను, స్థాయిలో చదువు నేర్పించిన విద్యాదాత, రామయ్య మరణం, విద్యార్థి లోకానికి, ప్రజలకు, వారి కుటుంబానికి తీరని లోటని, సిపిఎం పార్టీ గుడ్లూరు మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు అన్నారు. సంతాపం ప్రకటిస్తూ, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎంతోమంది పేద విద్యార్థులకు, కాలేజీ ఫీజు, హాస్టల్ ఫీజు, లలో రాయితీలు కల్పించి, వాళ్ల ఉన్నత స్థితికి తోడ్పడిన మహోన్నత వ్యక్తి అని, అన్నారు. వామపక్ష ఉద్యమాలకు, సిపిఎం ఉద్యమానికి , విరాళాల రూపంలో తోడ్పాటునందించేవారు అని కొనియాడారు.

# భైరవకోనలో యోగాంధ్ర కార్యక్రమం

## ఆరోగ్య జీవనశైలికి యోగాసనాలు ఎంతో మేలు

## దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 19**



ఆరోగ్య జీవనశైలికి యోగాసనాలు ఎంతో మేలు చేస్తాయని శరీరానికి చికిత్స ఎంతో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగాసనాలు సాధన చేస్తే శారీరిక మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి అన్నారు గురువారం చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన భైరవకోనలో భైరవేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనలతో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగాంధ్ర ప్రోగ్రాం ఇన్స్ట్రక్టర్ దర్శిగుంటపేట గ్రామమునకు చెందిన చంద్ర యోగాసనాలను నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని యోగాసనాలు చేశారు ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహ ణాధికారి వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ యోగాసనాల ద్వారా నాడీ మం డలాల శుద్ధి శ్వాస నియంత్రణ రక్తప్రసరణ మెరుగుదలతో పాటు మాన సిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. మధుమేహం రక్త పోటు గుండె సంబంధిత వ్యాధులకు నివారణగా యోగాసనాలు దోహదపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సరఫరా చేసిన స్కూల్ బ్యాగులు, పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్

## నాణ్యమైన బ్యాగులు, పుస్తకాలు సరఫరా పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులు.

## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ముత్తరాసుపల్లె గ్రామస్తులు.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 19**

పాఠశాలలకు ప్రభుత్వం సరఫరా చేసిన స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు ,నోట్ పుస్తకాలు తదితర సామాగ్రి ని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ విద్యార్థులకు పంపిణీ చేశారు. గురువారం కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని ముత్తరాసు పల్లె గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్కూలు బ్యాగులు ,పాఠ్యపుస్తకాలు ,నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బూట్లు తదితర వాటిని పంపిణీ చేశారు .ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం స్కూల్ బ్యాగులపై అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోను చిత్రీకరించి పాఠశాలల్లో కూడా రాజకీయాలు చేయాలని ప్రయత్నం చేశారన్నారు. కల్మషం లేని దేవుని లాంటి మనస్తత్వం కలిగిన చిన్నారులపై ఎలాంటి రాజకీయ నీడ పడకూడదనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం స్కూల్ బ్యాగులపై ఎలాంటి ఫోటోలు లేకుండా తయారు చేయించి పాఠశాలలకు సరఫరా చేశారని తెలిపారు. సాదాసీదాగా స్కూల్ బ్యాగులు సరఫరా చేయడం పట్ల విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతున్నారని ఆయన చెప్పారు. విద్యార్థులు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు తదితర వాటిని సద్వినియోగం చేసుకొని మంచి విద్యావంతులు కావాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు కూడా చిత్తశుద్ధి, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ,విద్యార్థులకు నాణ్యమైన నైతిక విలువలతో కూడిన విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆయన కోరారు..ఆ కార్యక్రమంలో తాటిచెర్ల మోటు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ముత్తరాసుపల్లె మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతుల కోసం సీఎం చారిత్రాత్మక నిర్ణయం

అన్నదాతల కోసం..

ప్రభుత్వమే బర్లి కొనుగోలు

ఎవరు ఊహించని విధంగా ప్రభుత్వ నిర్ణయం

భవిష్యత్తులో సమస్య రాకుండా

ప్రణాళికాబద్ధంగా అడుగులు

బర్లీ రైతుల కళ్ళల్లో ఆనందం నింపాం

పొగాకు కొనుగోలు సామాన్యమైన విషయం కాదు

నా సోదరుడు ఎమ్మెల్యే ఏలూరి రైతుల

న్యాయం చేయాలని ఒప్పించాడు

రైతులు కంపెనీల మోసాన్ని గ్రహించాలి

వచ్చే ఏడాది లాభాలు వచ్చే

ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

మంత్రి అచ్చెన్న కు సంఘీభావం తెలిపిన రైతులు

ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ట్రాక్టర్లతో ఎదురేగి స్వాగతం పలికిన అన్నదాతలు

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

సభలో ఎమ్మెల్యే ఏలూరి



















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 19**

రైతులు భయపడొద్దు... మోసపోవద్దు... మనది రైతు ప్రభుత్వం, నల్ల బర్లీ పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. గురువారం పర్చూరు మండలం పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం గోదామును ఆయన పరిశీలించారు. హెచ్ డి ఆర్, హెచ్ డి ఎం రకం బ్లాక్ బర్లీ పొగాకు ఒక క్వింటా ధర రూ. 12వేలు, హెచ్ డి ఎక్స్ రకం పొగాకు ఒక క్వింటా రూ.ఆరు వేలు ధరతో మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి ప్రకటించారు.నల్ల బర్లీ పొగాకును రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా కొనుగోలు చేస్తుందని మంత్రి అచ్చెన్న తెలిపారు. నా సోదరుడు ఎమ్మెల్యే ఏలూరి రైతులు రాజుగా ఉండాలి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించేలా అన్ని వనరులను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తోందన్నారు. రైతుల కష్టాలన్నీ తీరుస్తున్నాం, రహదారులు, నీటి ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి ప్రధమ ప్రాధాన్యత నిస్తున్నారని వివరించారు. 90% రాయితీపై స్ప్రింక్లర్లు, బిందు సేద్యానికి సంబంధించిన యంత్రాలను పంపిణీ చేశామన్నారు. గత ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1,650 కోట్లను చెల్లించామన్నారు. గడిచిన ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు.రైతులకు 24 గంటల్లోనే డబ్బులు చెల్లించిన ఘనత ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిర్చి, మామిడి, కొబ్బరి, బ్లాక్ బర్లీ పొగాకు పంటలకు తీవ్ర సమస్య వచ్చిందన్నారు. మిర్చి ధర తగ్గకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళిక బద్ధంగా మద్దతు ధరతో కొనుగోలు చేశారన్నారు. మామిడి పంటకు మద్దతు ధరను ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతుల పరిరక్షణ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. చివరి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు కొనుగోలు సాధ్యం కాదని రైతులు అపోహ పడ్డారని, అసాధ్యాన్ని హస్త ప్రభుత్వం సుసాధ్యం చేసిందన్నారు. విదేశీ మరకద్రవ్యం అధికంగా వచ్చే బ్లాక్ బర్లీ పొగాకు పంటను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. పొగాకు పంట అత్యధికంగా పర్చూరు నియోజకవర్గంలోని రైతులు సాగు చేశారని, వారికి ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందన్నారు. తదుపరి ఏ పంట వేసుకోవాలో ప్రభుత్వం నిర్ణయం మేరకు పంటలు సాగు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రణాళికతో ముందుకు సాగాలని రైతులకు సూచించారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను సాగు చేయాలని రైతులపై ఒత్తిడి తెచ్చిన కంపెనీలు ఇప్పుడు దిగుబడి రాగానే చేతులెత్తేశాయని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులకు అండగా నిలిచిందన్నారు. చరిత్రలో ఎక్కడా, ఎప్పుడు లేనట్లుగా ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలులు ప్రారంభించిందన్నారు. కొనుగోలు చేసిన పొగాకును విదేశాలకు ఎగుమతి చేయాలంటే నాణ్యతను, మార్క్ ఫెడ్ నిబంధనలను రైతులు తప్పనిసరిగా పాటించాలన్నారు. పొగాకు రైతులకు సుమారుగా రూ.500 కోట్లు నగదు రానున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు.పొగాకు రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులకు రైతులు గురిగాకుండా ప్రభుత్వం నూతన విధానాలతో ముందుకు వెళు ౹ందన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు, భూమి, వాతావరణ సమతుల్యతను బట్టి ఎలాంటి పంటలు సాగు చేయాలో ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని, అధికారుల సూచన మేరకు రైతులు పంటల సాగు చేయాలన్నారు. ప్రభుత్వ సూచనలు పాటిస్తే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలను అధిగమించవచ్చున్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తుందన్నారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం....**

రైతుల కళ్ళల్లో కన్నీరు చూడరాదనే ఉద్దేశంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ తెలిపారు. 20 మిలియన్ కేజీల బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఇందుకొరకు నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్ధంగా నిర్వహించాలని ఆయన సూచించారు. అధికారులంతా రైతులకు సేవ చేయాలనే దృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు రోజులకోసారి సమీక్షిస్తున్నారని వివరించారు. నష్ట పోతున్న రైతులను ఆదుకోవడానికి మొట్టమొదటిసారిగా ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేస్తుందన్నారు. రానున్న సంవత్సరంలో ఇలాంటి తప్పులు చేయకుండా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచనలు చేశారు. ఎలాంటి పంటలు వేయాలో రైతుల ఇంటి వద్దకే వచ్చి వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తారని వివరించారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వం....

రైతులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మార్క్ ఫెడ్ ఎండి మంజీర్ జిలాని సమాన్ చెప్పారు. రైతులు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కొనుగోలు కేంద్రానికి తెచ్చే పొగాకు 20 శాతానికి మించి తేమ ఉండరాదని స్పష్టం చేశారు. కొనుగోలు అంతా ఆన్ లైన్ లోనే జరుగుతుందన్నారు. పేర్లు నమోదు చేసుకున్న రైతులకు నిర్ణయించిన తేదీలలోనే విక్రయించాలని, కేటాయించిన పరిమాణాన్ని మాత్రమే తీసుకువెళ్లాలన్నారు. అవగాహనతో సమస్యలన్నీ తొలగిపోతాయని స్పష్టం చేశారు.

**చరిత్రలో చారిత్రాత్మక నిర్ణయం....**

రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా ఆదుకోవటానికే ప్రభుత్వం ముందుకు వచ్చి బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. దేశ చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. పొగాకు అమ్మకాలలో ఇబ్బందులు తొలగించడానికే రెండు గ్రేడ్ లుగా విభజించిందన్నారు. ప్రతి రైతు పండించిన పొగాకు ఉత్పత్తిని గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు సీఎం యాప్ లో నమోదు చేస్తారు. ఆన్ లైన్ లో నమోదు చేసుకున్న రైతులు గోదాము దగ్గరకు పొగాకును ఎప్పుడు తీసుకుని రావాలి, ఎంత ఉత్పత్తి తీసుకురావాలి, ఏ సమయంలో రావాలో రైతు ఫోన్ నెంబర్ కు మెసేజ్ వస్తుందన్నారు. మెసేజ్ వచ్చినప్పుడు మాత్రమే రైతులు పంటను తెచ్చుకోవాలన్నారు. సమాచారం లేకుండా గోదాముల వద్దకు పొగాకు పంటను తీసుకు వెళ్లరాదన్నారు. అనుమతి లేకుండా హెచ్ డి ఎం బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేయరాదన్నారు. కంపెనీల నోటి మాటలు నమ్మి మోసపోవద్దు, లిఖితపూర్వక ఒప్పందాలు ఉంటేనే పొగాకు పంటను సాగు చేయాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు మొగ్గు చూపాలన్నారు. పంటల సాగు విషయంలో వ్యవసాయశాఖ సిబ్బంది సూచనలు పాటించి సహకరించాలన్నారు. అపూర్వ స్వాగతం ట్రాక్టర్లతో సంఘీభావం.. పర్చూరు పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు పర్చూరు వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు కి ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో వేలాదిగా రైతులు ఎదురేగి వై జంక్షన్ వద్ద ఘన స్వాగతం పలికారు. సుమారు 200 ట్రాక్టర్లతో తమ సంఘీభావాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అడుగడుగునా పూలు చల్లుతూ తమ ఆనందం, హర్షం వ్యక్తం చేశారు. పర్చూరు ప్రధాన కూడలి నుంచి మార్కెట్ యార్డ్ వరకు రైతులు నిర్వహించిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులతో తన ఆనందాన్ని పంచుకున్నారు. రైతులు పెద్ద ఎత్తున బాణాసంచాతో హర్షం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తొలుత వై జంక్షన్ లోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, ఎమ్మెల్యేలు మద్దులూరి మాలకొండయ్య, బి ఎన్ విజయ్ కుమార్ , వేర్ హౌసింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్, లేట్ క్యాప్ చైర్మన్ ఎరిక్షన్ బాబు,బుడ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,రైతు మిషన్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, జిల్లా సహకార శాఖ అధికారి శ్యాంసన్, జిల్లా అధికారులు తదితర శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యులకు సూచించారు







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,19:**
గురువారం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన మోపిదేవి లో రావివారి పాలెం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలోని మందుల విభాగాన్ని, ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఏ మందులు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా పాముకాటు విరుగుడు మందు, రాబీస్ వ్యాధి మందులు ఉన్నాయా లేదా విచారించారు. ఏ ఏ రకాల పరీక్షలు చేస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడి రోగులను నాగినేని రామారావు, లక్ష్మీ సులోచన, తుమ్మల శంకర్రావు తదితరులను వైద్యం ఎలాగుంటుందని, డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు మంచిగా వైద్యం అందిస్తున్నారని వారు సమాధానం చెప్పగా జిల్లా కలెక్టరు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ రావి దుర్గావాణి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కింది భవనంలో గదులు సరిపోక వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని పై భవనం సరిగా పూర్తికాక ఇంకా అప్పగించలేదని దాన్ని అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత రహదారులు భవనాల ఇంజనీర్లకు ఫోన్ చేసి పై అంతస్తు భవనాలను త్వరగా పూర్తి చేసి అప్పగించాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అదనపు డి ఎం హెచ్ ఓ వెంకటరావు, తహసీల్దారు శ్రీవిద్య, ఎంపీడీవో స్వర్ణ భారతి, పిహెచ్ సి డాక్టర్లు అనిల్ కుమార్, లక్ష్మీనాధ్ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్ పవర్
## గుంటూరు । బాపట్ల । పల్నాడు

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై కఠినమైన చర్యలు తీసుకోండి..

**టిడిపి పార్టీ జిల్లా బిసి ప్రతినిధి, రాచకొండ లక్ష్మయ్య ..**

**పెన్ పవర్, గుంటూరు, జూన్. 19:**
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సత్తెనపల్లి నియోజకవర్గంలో రెంటపాల ఉపసర్పంచ్ మల్లికార్జున రావు విగ్రహం ఆవిష్కరణకి నిన్న ఒక వైసీపీ కార్యకర్త తెలుగుదేశం కార్యకర్తలని నరుకుతను అని పోస్టర్లు తో ప్రకటించాడు, కానీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందులో తప్పేముంది మంచిదే కదా?? ఇది దుర్మార్గమైన తీవ్రంగా ఖండిస్తున్నాను, మంచిదే కదా,అని చెప్పి జగన్మోహన్ రెడ్డి ఆ ఉన్మాదిని ప్రోత్సహించాడు ఈ విషయం మీద మొదటిసారిగా స్పందించాలని పిస్తుంది ఇంతకాలం మౌనంగా ఉన్నాను.నిన్న చూసిన తర్వాత అనిపించింది. ఇప్పటికి కూడా ఈ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కంట్రోల్ చేయలేక పోతే ఈ రాష్ట్రం కి ప్రజలకు మాకు





భరోసా ఇవ్వలేనట్టే సార్ మీరు ఎంత బాగా పరిపాలించినా కూడా ఇలాంటి వ్యక్తి మాటలు చేతలు సమాజాన్ని భయపెట్టే దిశగా వెళుతున్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీరు సరైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక్కడ మొహమాటంగా తావు లేదుఈ సమాజాన్ని భయభ్రాంతులను చేసే స్టేట్మెంట్లు ఎవరు ఇచ్చినా కాని వారి మీదచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీరు కఠినమైన చర్యలు తీసుకుంటారని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య ఆశిస్తున్నాను అన్నారు.

# భూముల రీ సర్వే వలన రైతులకు ఎంతో మేలు కలుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,19:**
గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ మోపిదేవి మండలంలోని వెంకటాపురం గ్రామ సచివాలయాన్ని, అంగన్ వాడి ప్రీ ప్రైమరీ పాఠశాలను సందర్శించారు. తొలుత జిల్లా కలెక్టర్ వెంకటాపురం గ్రామ సచివాలయంలో రైతులతో రీ సర్వే గురించి ముఖాముఖి మాట్లాడారు. అన్నవరంలో జరుగుతున్న రీ సర్వే వివరాలను కలెక్టర్ సర్వేయర్లు హేమా, సుధీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు అబ్బూరి నాంచారయ్య, రావి వసంతరావు, రావి వెంకటేశ్వరరావు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ భూముల రీ సర్వే వలన రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఇదివరకు తాము భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగేవారమని, ఇప్పుడు అధికారులు సర్వేయర్లు తమ పొలం దగ్గరికి వచ్చి సర్వే చేసి సరిహద్దులు చూపి సమస్య ఎలాంటి సమస్య లేకుండా చేయడం సంతోషంగా ఉందన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని అంటూ మొదట్లో కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఉంటాయని, రీ సర్వే పూర్తి అయితే రాబోయే రోజుల్లో భూ వివాదాలు సమస్యలు ఏమి ఉండవన్నారు. ఇదివరకు భూ రికార్డులు పకడ్బందీగా ఉండేవి కాదని, భూమి పైన వాస్తవంగా ఉన్న కొలతల ప్రకారం రికార్డులలో ఉండడం లేదన్నారు. ఇటువంటి భూ సమస్యలను పరిష్కరించుట కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వాస్తవంగా భూమి ఉన్నది ఉన్నట్లుగా రికార్డుల లోకి నమోదు చేయడం జరుగుతుందన్నారు దీంతో కొంత హెచ్చుతగ్గులు అవుతాయన్నారు. ప్రభుత్వమే చట్టపరంగా 5 శాతం తేడా ఉండే అవకాశం ఉందని స్పష్టం చేసిందన్నారు. ఈ సందర్భంగా రైతు రావి వసంతరావు మాట్లాడుతూ మంగళవాని సింక్ డ్రైన్, కాలువ 11/1 లో పూడికలు పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉందని ఆ పూడికలను తొలగించే ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత జలవనరుల శాఖ ఇంజనీర్లకు ఫోన్ చేసి ప్రకాశం బ్యారేజీ నుండి నీటిని విడుదల చేసినందున వెంటనే పూడికలు తొలగించాలని ఆదేశించారు. తదుపరి రైతులు గ్రామ సచివాలయం భవనం పక్కనే అసంపూర్తిగా నిలిచిపోయిన పంచాయితీ భవనం చూపించి ఆ భవనం పూర్తయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత పంచాయితీ అధికారులకు ఆ భవనం పూర్తిచేయాలని సూచనలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమీపంలోని అంగన్వాడి ప్రీ ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేశారు. ఆ సమయంలో భోజనం చేస్తున్న 8 మంది చిన్నారులను ఎంతో ఆప్యాయంగా పలకరించి అన్నము, సాంబారు ఎలా ఉన్నాయని వారిని అడిగి తెలుసుకున్నారు. బాగున్నాయని వారు చెప్పడంతో జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి జిల్లా కలెక్టర్ పిల్లల చదువు గురించి, సరఫరా అవుతున్న బియ్యము, కోడిగుడ్లు తదితర నిత్యావసర వస్తువుల గురించి అంగన్వాడీ కార్యకర్త కళ్యాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు శ్రీవిద్య, ఎంపీడీవో స్వర్ణ భారతి, వీఆర్వో వరప్రసాద్, ఐ సి డి ఎస్ పి డి ఎం ఎన్ రాణి, సిడిపిఓ తులసి కుమారి ఆయా విజయలక్ష్మి పాల్గొన్నారు.



# అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడటం చాలా బాధాకరం : గాదె

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 19:**
నియోజక వర్గంలోని ఎ ఓడెండ్ల గ్రామానికి చెందిన నాశం ఆదినారాయణ తూ బాడు గ్రామానికి చెందిన సిరి బోయిన గోపాలరావు మిరప, పత్తి రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మరియు జనసేన సమన్వయకర్త తోట.రాజ రమేష్, మండల పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి, బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కూటమి ప్రభుత్వం తరఫున పూర్తిగా వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుభాని,పట్టణ నాయకులు మునీర్ హసన్, మండల నాయకులు , ధడదాసుల శరత్ , రామారావు, పత్తి సాంబ, హర్షవర్ధన్, జగదీష్, రమణయ్య,యోబు, అచ్చు, కోల వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.





# యోగా వలన ఆరోగ్యం, మానసిక స్థితి, శరీర దారుఢ్యం మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 19**
గురువారం, చీరాల మండలం చీరాల వాడరేవు రోడ్ లోని నగలవనంలో యోగా అవగాహన కార్యక్రమమును నిర్వహించారు.యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రపంచం అంతా జరుపుకుంటుందని అన్నారు.యోగా అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ అని ఆయన తెలిపారు. యోగాను ఎన్నో సంవత్సరాల కిందట ఋషులు, పూర్వికులు రూపకల్పన చేశారని ఆయన అన్నారు. దయనందిన జీవితంలో మానవులందరూ యోగాను సాధన చేస్తే వారి శరీరం ఆరోగ్యంగా,మానసిక స్థితి సమతుల్యతతో అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి యోగ ప్రక్రియను భారతదేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి పరిచయం చేస్తే బాగుంటుందని,ప్రపంచమంతా యోగ పట్ల ఆకర్షితులు అవ్వటానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం పనికి వస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి కి ప్రతిపాదించారని ఆయన తెలిపారు. అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదించి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని ఆయన తెలిపారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు 172 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. యోగ పట్ల అనేక దేశాలు ఆకర్షితులై వారు యోగాను చేస్తూ వాటి ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు. గతంలో గుజరాత్ రాష్ట్రంలో లక్ష 53 వేల మందితో ఒక యోగ కార్యక్రమాన్ని నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో నమోదైనదని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో అత్యంత భారీగా ఒక మాస్ యోగ నిర్వహించి ఆ చరిత్రను తిరగరాయడానికి జూన్ 21వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ నుండి శ్రీకాకుళం వరకు 5 లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో యోగా కార్యక్రమాలను మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జూన్ 21న ఆంధ్రప్రదేశ్ లో 2 కోట్ల మందితో ప్రతి జిల్లాలో, మండలంలో, గ్రామాలలో 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో రామాపురం బీచ్ మరియు సూర్యలంక బీచ్ లో పెద్ద ఎత్తున 10 వేల మందితో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2047 సంవత్సరం నాటికి ఆర్థికంగా, సంక్షేమంగా భారతదేశం వికసిత్ భారత్ వైపు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా, మానసిక సమతుల్యతతో ప్రజలు మరింత దృఢంగా ఉండటం కోసం యోగాను మనం నిర్ణయించుకున్నామని ఆయన అన్నారు. యోగాంధ్రకు సమాంతరంగా ప్రజల దగ్గర సౌభాగ్యమే కాకుండా మంచి మనసు, శరీరం, ఆరోగ్యం ఉండాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ తో పాటు యోగాంధ్రగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎం. మాలకొండయ్య మాట్లాడుతూ యోగాను అలవాటు చేయడానికి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు. యోగా వలన మేలు జరుగుతుందని, ఆరోగ్యపరంగా వచ్చే సమస్యలను కొంతవరకు తగ్గించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ యోగ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై మరియు అధికారులపై ఉందని అన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో భారీ ఎత్తున 5 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 11 అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, జిల్లా అధికారులు, ఎన్ సి సి విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.








# నేడు 5 వేల మందితో యోగా సాధన

## - జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపు







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 19**

ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మినీ స్టేడియం ను సందర్శించి ఈ నెల 20వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సుమారు 5 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు యోగ కార్యక్రమానికి హాజరగుచున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యోగ కార్యక్రమం ఏర్పాట్లను, ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనుచున్నారని, అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు ఈ యోగ కార్యక్రమంలో పాల్గొనబోతున్నట్లు తెలిపారు. మన జిల్లాలో 11 లక్షల మంది ప్రజలు రిజిస్ట్రేషన్ అయివున్నారని, 6458 ప్రదేశాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు పెద్ద ఎత్తున 21 న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్ డి ఓ లక్ష్మీ ప్రసన్న, మెప్మా, డిఆర్డిఏ పిడి లు శ్రీహరి, నారాయణ, పశు సంవర్ధక శాఖ జేడి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కంచర్ల రామయ్య మృతి పట్ల మాగుంట సంతాపం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 19**

ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మరియు ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ అధినేత కంచర్ల రామయ్య మరణ వార్త ఎంతో దిగ్ర్భాంతి కలిగించినది ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయం డిల్లీలో తనకు తెలిసిన వెంటనే ఆయన కుమారుడు, యం.ఎల్. సి. కంచర్ల శ్రీకాంత్ తో ఫోనులో మాట్లాడినట్లు తెలిపారు. కంచర్ల రామయ్య జర్నలిస్ట్ గా ప్రజలకు, ఇంజినీరింగ్ కాలేజి అధినేత గా విద్యార్థి లోకానికి ఎనలేని కృషిచేసి ప్రజా నేతగా మంచి గుర్తింపు పొందారని గుర్తు చేసుకున్నారు. మంచితనానికి, మానవత్వానికి ఆయన నిలువెత్తు నిదర్శనం అని ఆయన లేని లోటు జిల్లా ప్రజానీకానికి, విద్యార్థులకు తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి మాగుంట ప్రఘాడ సానుభూతి తెలియజేశారు.

## విద్యార్థికి చదువుకి సూర్య శ్రీ ట్రస్ట్ ఆర్థిక సాయం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 19**

ఒంగోలులోని బండ్లమిట్లకు చెందిన విద్యార్థి సలాం పై చదువులకు కోసం సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 31,000 లు ఆర్థిక సాయాన్ని ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళి కృష్ణ అందజేశారు. ఎన్.ఆర్.ఐ నరేష్ కుమార్ మద్ది సహకారంతో ఈ సాయం అందజేశారు. విద్యార్థి నూతన వస్త్రాల కోసం 1500 రూపాయలను సహాయం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ షేక్. సర్దార్ భాష పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### - కందుల నారాయణరెడ్డి

**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 19**

ఆమదాలవలస నియోజకవర్గం లో పొందూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 21వ తేదీన జరిగే యోగేంద్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా నిర్వహించబోయే యోగాంధ్ర కార్యక్రమం పై అధికారులు, కూటమి ముఖ్య నాయకులు తో సమీక్షా సమావేశ జరిగింది. ఆమదాలవలస శాసన సభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవి కుమార్, పెదన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ లతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు చిగిలిపల్లి రామ్మోహన్, కిల్లి నాగేశ్వరావు,బలగ శంకర్,భాస్కర్, అన్నెపు రాము,అనకాపల్లి రంగనాయకులు, బాడాన శేషగిరి, మండల పరిధిలోని ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు హాజరయ్యారు.





# స్కూల్ బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి

### నిబంధనల ప్రకారం అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలి

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు

**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూన్ 19**

ప్రైవేటు పాఠశాలలు, కళాశాల బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సులకు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన సీనియర్ డ్రైవర్‌ను పెట్టుకోవాలన్నారు. బస్సులు కండీషన్, టైర్లు, హెడ్ లైట్లు బాగుండాలనీ తెలిపారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్, పిల్లలు దిగడానికి వీలుగా బస్సు ఫుట్‌బోర్డు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సు, అగ్ని మాపక రక్షణ పరికరాలు లేకపోతే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వడం జరగదన్నారు. స్కూల్ యాజమాన్యాలు వారి బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ చేయించుకోవాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# విద్యార్థులకు యూనిఫాం బట్టలు పంపిణీ



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 19**

చంద్రశేఖరపురం మండలంలోని పెద్ద రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా కమిటీ వైస్ చైర్మన్ ధనెంకుల అరుణ అధ్యక్షతన యూనిఫాం బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు, దర్శి ఆదినారాయణ, దనెంకుల మాలకొండయ్య,సుబ్బారాయుడు, దనెంకుల నాగరాజు, కందేర నాగశేషయ్య,కందేర నాగేశ్వరరావు,ఆర్ వెలుగొండయ్య,యం నాగార్జున, ఆర్ పవన్,ఉపాధ్యయబృందం,గ్రామ పెద్దలు పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి గురించి ఉపాధ్యాయులు గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా అట్లూరి రామకృష్ణంరాజు మాట్లాడుతూ పాఠశాల స్టోర్ రూమ్ మరమ్మతులు ,టాయిలెట్లుకు నీటిసరపరాకు పైప్ లైన్ నిర్మాణములను తన సొంత నిధులతో పనులు చేపడతానని ,పాఠశాలలో 10వ తరగతిలో మార్కుల్లో టాపర్ గా వచ్చిన విద్యార్థికి ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు ,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో ప్రతి సంవత్సరం శ్రావణ బహుళ చతుర్దశి రోజు తల్లి తండ్రులు అట్లూరు వెంట్రాజు – ఆదెమ్మ జ్ఞాపకార్థం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ స్వీట్స్ పంపిణీ చేస్తానని వాగ్దానం చేసి అందరి సమక్షంలో పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.



## రోడ్లు ఆక్రమణలు తొలగించిన ప్రాంతాల్లో పనులు చేపట్టాలి

### సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్.



**పామూరు,పెన్ పవర్ జూన్19.**

పట్టణంలో చేపట్టిన ఆక్రమణలు తొలగించిన ప్రాంతాల్లో కాలువలలో పూడికతీత పనులు చేపట్టి రోడ్ల విస్తరణ పనులు ప్రారంభించాలని సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అన్నారు. గురువారం స్థానిక గుజ్జుల ఎలమందరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కనిగిరి, సిఎస్ పురం, కందుకూర్, నెల్లూరు రోడ్ల లో కాలువలపై ఉన్న ఆక్రమణలు తొలగించి శుభ్రం చేయకపోవడం వలన ఏర్పడిన దుమ్ము ,దూళి తో ప్రజలు ఇబ్బందులు ను ఎదుర్కొంటున్నారని అన్నారు. త్వరితగతిన రోడ్లు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. ఆక్రమణల తొలగింపులు లో వీధిలో పడిన తోపుడు బండ్లు, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కంచర్ల రామయ్య మృతి బాధాకరం

### నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్



**కందుకూరు పెన్ పవర్, జూన్ 19:**

విద్యావేత్త, ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఉన్నత స్థానాలలో నిలబెట్టిన కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య మృతి బాధాకరమని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు. మంచి వ్యక్తిత్వం కలిగిన రామయ్య జర్నలిస్టుగా జీవితాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారని, కందుకూరు ప్రాంతానికే తలమానికమైన ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని స్థాపించి వేలమంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఇచ్చారన్నారు. రామయ్య లాంటి మంచి మనిషి మన మధ్యన లేడనే విషయం జీర్ణించుకోలేకపోతున్నానని, రామయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి రామయ్య మృతి తీరని లోటు :ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**కందుకూరు పెన్ పవర్, జూన్ 19:**

విద్యావేత్త, కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య మృతి తీరని లోటు అని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఒక పాత్రికేయులుగా జీవితాన్ని ప్రారంభించి.. కళాశాల కరస్పాండెంట్ గా వేలాది మందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. కందుకూరు ప్రాంతానికే తలమానికమైన ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని స్థాపించి వేలమంది విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించారన్నారు. రామయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కి, వారి కుటుంబానికి దేవుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# యోగాతో జీవితకాలం ఆరోగ్యవంతులుగా ఉండండి - జిల్లా కలెక్టర్

**మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహణ.**

**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, అధికారులు, విద్యార్థులు.**

**ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు నిర్వహించిన యోగా శిక్షకులు.**







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,19:**
ప్రతి రోజు యోగా సాధన చేసి జీవితకాలం ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవమును రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర-2025 కార్యక్రమములు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం మోపిదేవి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.రాంజీ, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు, వివిధ శాఖల అధికారులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులు, ప్రజలతోపాటు సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ప్రత్యేక వేదిక నుండి యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి నమస్కార ముద్ర ప్రార్థన గీతంతో ప్రారంభించి ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి యోగ ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు సౌకర్యంగా ఆసనాలు వేసేందుకు వీలుగా మైదానంలో పచ్చని తివాచీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసి వారికి అల్పాహారం, తాగునీరు అందించారు. ముఖ్యమైన ఔషధాలతో ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధనను చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో జీవితకాలం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని, క్రమం తప్పకుండా సాధన చేయాలని విద్యార్థులకు ఉద్బోధించారు. నిత్యం యోగ చేయడం ద్వారా దేహం రబ్బరు మాదిరి వొంగే గుణం కలిగి ఉంటుందని తద్వారా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయన్నారు. ఇతర శారీరక వ్యాయామాలు చేసినప్పుడు కేవలం శరీరం మాత్రమే ప్రయోజనం పొందుతుందని, కానీ యోగ సాధనతో శరీరం మనసు రెండూ ఏకమై బహుళ ప్రయోజనాలు పొందుతామన్నారు. ఆరోగ్యం కోసం చేసే ఖర్చుల బాధ కూడా తప్పుతుందని, తద్వారా డబ్బును ఆదా చేసిన వారవుతారన్నారు. గత సంవత్సరం జూన్ 21 వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి మచిలీపట్నంలో యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానన్నారు. యోగా వల్ల తన శరీరంలో ఎన్నో మార్పులు వచ్చాయని, శరీర బరువు అదుపులో ఉండటంతో పాటు నాణ్యమైన నిద్ర, చురుకుదనం, వృత్తిపరంగా నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, ఒత్తిడిని జయించడం వంటివి యోగాతోనే సాధ్యమైందని కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం యోగాను ప్రపంచానికి ప్రసాదించిన గొప్ప వరం అని పేర్కొన్నారు. దాదాపు 5 లక్షల మందితో విశాఖపట్నంలో యావత్ ప్రపంచం ఆంధ్ర రాష్ట్రం వైపు చూసేలా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమమును ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో యోగ ప్రాముఖ్యతను ప్రజలందరికీ చాటి చెప్పేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇటీవల అవనిగడ్డ నియోజకవర్గంలో ఘంటసాల బౌద్ధ స్తూపం వద్ద, నాగాయలంకలో జల యోగాసనాలు, అదేవిధంగా నేడు అవనిగడ్డలో ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాగాయలంక గ్రామంలో జల యోగాసనాలు నిర్వహించటం దేశంలోని మొట్టమొదటిదిగా భావిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ యోగా సాధన చేసి శారీరక మానసిక ఆరోగ్యం పొందాలని ఆయన సూచించారు. జిల్లా ఎస్పీ గంగాధర్ మాట్లాడుతూ జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలంటే యోగాను జీవన శైలిలో తప్పనిసరిగా భాగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు యోగా సాధనతో మానసిక శారీరక ఆరోగ్యం పొందవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోందని, ఇటీవల నాగాయలంక గ్రామంలో వినూత్నంగా జల యోగాసనాలు నిర్వహించి కృష్ణాజిల్లా ఒక ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఏ వృత్తిలోనున్న, వ్యాపారం చేస్తున్న లేదా విద్యనభ్యసిస్తున్న విద్యార్థులైన ప్రతి ఒక్కరూ యోగాను అనుసరించి ప్రయోజనం పొందాలని సూచించారు. అనంతరం యోగ విశిష్టతను తెలియజేస్తూ యార్లగడ్డ విద్యార్థులు వివిధ యోగ విన్యాసాలతో చిన్నారులు చేసిన అద్భుత నృత్య ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా యోగశిక్షకులు, చిన్నారులను అతిథులు శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బందరు ఆర్డిఓ కే.స్వాతి, అవనిగడ్డ సబ్ డివిజన్ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, జిల్లా పర్యాటక శాఖ అధికారి జి.రామలక్ష్మణరావు, మెప్మా పీడీ సాయిబాబు, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి భవిరి శంకర్ నాథ్, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పిటిసి మెడబలిమి మల్లికార్జునరావు, సర్పంచ్ నందిగం మేరీరాణి, ఎంపీడీవో జంగం స్వర్ణ భారతి, తహసిల్దార్ మేడపాటి శ్రీవిద్య, ఆయుష్ శాఖ అధికారులు డాక్టర్ జావేద్ ఖాన్, వాహిని, యోగ గురువులు మద్దాల చింతయ్య, నాగరాజు, శేష ప్రసన్న, విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటలు ప్రజల సేవలోనే, ఉంటాను..తూర్పు ఎమ్మెల్యే నసీర్...



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 19:**
ప్రజా సేవలోనే నిమగ్నమయ్యామని, ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా తాము ముందుంటామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సీసీ రోడ్లు, సీసీ రోడ్లు, పైపు లైన్ల నిర్మాణానికి రూ.76 లక్షలతో మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలిసి శంకుస్థాపనలు చేశారు. తొలుత ఆయా ప్రాంతాలకు వెళ్లిన నసీర్ కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాకీర్ హుస్సేన్ నగర్ లో రూ.40 లక్షలతో సీసీ డ్రెయిన్లు, శ్రీనగర్ లో సీసీ రోడ్లకు రూ.27 లక్షలతో, వినోభా నగర్ లో పైపు లైన్ల నిర్మాణానికి రూ.9 లక్షలతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ప్రాంతాల్లో పర్యటిస్తుంటే ప్రజల నుంచి దగ్గరకు వచ్చి.. తమ పిల్లలందరికీ తల్లికి వందనం డబ్బులు పడ్డాయని, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలని చెబుతున్నారని అన్నారు. తమ బిడ్డల చదువులకు ఇక ఢోకా లేదని సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో ఈ ప్రాంతాల్లో అడుగుపెట్టాలంటే ప్రజలు ఇబ్బందులు పడేవారని, చినుకు పడితే చాలు రోడ్లన్నీ మురుగుతో అధ్వానంగా కనిపించేవని చెప్పారు. కేవలం ఏడాది కాలంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధికి సరికొత్త నిర్వచనం చెప్పామని వివరించారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ .. గ్రాండ్ సక్సెస్ అయ్యిందని, చెప్పిన మాట చెప్పినట్లుగా అమలు చేస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సహకారంతో గుంటూరు నగరాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు నడుం కట్టామని, 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నామని వెల్లడించారు. ఇది మాటలు చెప్పే ప్రభుత్వం కాదని, చేతల్లో చేసి చూపించే ప్రభుత్వమని స్పష్టం చేశారు.

## విశ్వబ్రాహ్మణ కాలనీ వాసుల సమస్యలపై మాచర్ల మున్సిపల్ చైర్మన్‌ని కలిసిన కాలనీవాసులు



**మాచర్ల జూన్ 19 (పెన్ పవర్ న్యూస్)**
మాచర్ల పట్టణంలో శ్రీశైలం రోడ్ లోని విశ్వబ్రాహ్మణ కాలనీ వాసుల సమస్యలు గత పది సంవత్సరాల నుంచి మేము ఈ కాలంలో నివసిస్తున్నాము నేటికీ ఈ కాలనీలో ఎలాంటి అభివృద్ధి లేదు మాకు ఈ కాలనీలో సిసి రోడ్లు కరెంటు స్తంభాలు స్ట్రీట్ లైట్లు మంచినీటి సమస్యతో ఈ కాలనీలో నివసించలేకపోతున్నాము తక్షణమే మా అందు దయవుంచి మంచినీటి కరెంటు సీసీ రోడ్డు సమస్యలు తీర్చమని మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్ కలిసి వినతిపత్రం అందించిన కాలనీవాసులు. సంబోజు. వేణు (సీనియర్ ఈ.ఈ. ఆ పార్టీనాయకుదు. (విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ.శ్రీ టేనేపల్లి, శ్రీనివాసాచారి విశ్వబ్రాహ్మణ సంఘం మాచర్ల నియోజకవర్గం అధ్యక్షులు. భాస్కరాచారి, శ్యామసుందరాబారి, దేకి సాంబశివరావు. అప్పారావు , వెంకటేశ్వర్ణ, శంకర్, గురవయ్య, చంద్ర శేఖర్, నాగభూషణం. పాల్గున్నారు.

## వేరుశనగ పంట దిగుబడి అధ్యయన కార్యక్రమము





**చీరాల ,పెన్ పవర్ , జున్ 19**
చీరాల మండలం కావూరి వారి పాలెం పంచాయతీ బాపట్ల వ్యవసాయ కళాశాల దత్తత గ్రామం గనుక కళాశాల విద్యార్థులు గ్రామంలో రైతులను కలసి వేరుసెనగ పంటలలో ఖర్చులు దిగుబడి లాభము ఎంత వస్తుంది అధ్యయన కార్యక్రమాన్ని నిర్వహించారు తరువాత వారు వేరుశనగ పొలాన్ని పరిశీలించి దానికి వచ్చే తెగుళ్లను గురించి రైతులకు వాడవలసిన మందుల విధానాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చీరాల వైయస్సార్ రైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి కాలేజీ ప్రొఫెసర్ అపర్ణ విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో అంగన్వాడీలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన - సిడిపిఓ ప్రసన్న





**చల్లపల్లి, పెన్ పవర్, జూన్, 19:**
మొవ్వ ఐసిడిఎస్ సిడిపిఓ గా ఇటీవల బాధ్యతల స్వీకరించిన ప్రసన్న గురువారం ఉదయం చల్లపల్లిలో అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఆమె అంగన్వాడీ కేంద్రాలకు చేరుకుని ఆయా కేంద్రాల పరిసర ప్రాంతాలను పరిశీలించడంతోపాటు అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారు లతో కొద్దిసేపు గడిపి వారి నుండి పలు ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకున్నారు అంగన్వాడి రికార్డులను పరిశీలించడంతోపాటు ప్రభుత్వం నుండి సరఫరా అవుతున్న ఆహార నిల్వలను పరిశీలించారు. పిల్లల తల్లులను కలిసి అంగన్వాడి సమయపాలన పాటిస్తున్నది లేనిది ప్రభుత్వం నుండి అందిస్తున్న ఆహార పదార్థాలను సక్రమంగా అందిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ప్రతినెలా అంగన్వాడీలో ఆరోగ్య పరీక్షలు జరుగుతున్నది లేనిది తెలుసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా పిల్లలను అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ నిర్వహణతో పాటు పిల్లలకు ఆటపాటలు నేర్పిన విధానాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి 13 మరియు 1నెంబర్ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించగా ఐసిడిఎస్ చల్లపల్లి సెక్టర్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి లక్ష్మీపురం సెక్టర్ సూపర్వైజర్ విశ్రాంతమ్మ లతోపాటు అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగ సభ ఆధ్వర్యంలో యోగ ర్యాలీ, అవగాహన సదస్సు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం,జూన్,19:**
ప్రతి ఒక్కరూ యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలని యోగా గురువులు ఘంటసాల గుర్నాథ్ బాబు పేర్కొన్నారు. యోగాంధ్ర లో బాగంగా గురువారం ఉదయం నగరంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఆవరణలో యోగ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎపి యోగ సభ, మచిలీపట్నం యోగా గురువులు గురునాధబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాస్మోపాలిటన్ క్లబ్ సెక్రటరీ వాలిశెట్టి రవి, సభ్యులు స్థానిక నాయకులు మాదివాడ రాము నగర ప్రజలు యోగాసనాలు వేశారు. అనంతరం జరిగిన యోగా అవగాహన సదస్సు లో యోగా ప్రాముఖ్యత గురించి గురునాధబాబు, మాదివాడ రాము వివరించారు. నిత్యం యోగా ఆచరించి ప్రతి ఒక్కరు ఆరోగ్య ప్రయోజనాలు పొందాలన్నారు. అనంతరం కాస్మోపాలిటన్ క్లబ్ నుండి బయలుదేరి యోగ చేద్దాం ఆరోగ్యంగా ఉందాం, మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంచుకుందాం, ప్రాణం ఉన్నంతవరకు ప్రాణాయామాలు చేద్దాం : ఆయుష్ను ఉన్నంతవరకు ఆసనాలు వేద్దాం అనే నినాదాలతో నగర వీధుల్లో యోగా ర్యాలీ నిర్వహించారు.








## ప్రముఖ న్యాయవాది కెనడి గుండెపోటుతో మృతి



**మాచర్ల జూన్ 19 (పెన్ పవర్ న్యూస్ )**
న్యాయస్థానాలలో న్యాయవాదిగా పనిచేసిన కెనడి గుండెపోటుకు గురై హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. సుదీర్ఘకాలం మాచర్ల న్యాయస్థానంలో న్యాయవాదిగా పనిచేస్తున్న కెనడి అభ్యుదయ వాదిగా ప్రజాసంఘాల నాయకుడిగా చాలా మందికి పరిచయం. మాచర్ల బారసోసియేషన్ అధ్యక్షునిగా, మాచర్ల నియోజకవర్గ బహుజన్ సమాజ్ వాది పార్టీ ఇన్చార్జిగా బహుజనులకు రాజ్యాధికారం కావాలంటూ రాజకీయాలలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన అధ్యక్షునిగా ఉన్న కాలంలో మాచర్లకు బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సిరాం, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపకులు ములాయం సింగ్ యాదవ్ కూడా మాచర్ల వచ్చారు. కెనడీ మృతి పట్ల పలు ప్రజాసంఘాల నాయకులు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

# కష్ట కాలంలో టిడిపి కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.! -మరణించిన కార్యకర్త కుటుంబ సభ్యుల ఖాతాలో.... ఐదు లక్షల భీమా నగదు జమా.**

**ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపిన... కుటుంబ సభ్యులు.**

**కష్టించి పనిచేసే ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యులతో సమానం...**

**కష్టాల్లో ఉన్న తమకు అండగా నిలిచిన.....ఎమ్మెల్యే రాము సహకారం మరువలేం: బాధిత కుటుంబ సభ్యులు.**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం,జూన్,19:**
దేశంలోనే మరే రాజకీయ పార్టీకి లేనివిధంగా తెలుగుదేశానికి మాత్రమే కార్యకర్తల సంక్షేమనిధి ఉందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించే సంస్కృతి తెలుగుదేశం సొంతమన్నారు. ఇటీవల ప్రమాదంలో మరణించిన నందివాడ మండలం అరిపిరాల గ్రామానికి చెందిన కొసనం నరసింహారావు కుటుంబ సభ్యులు గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును గురువారం కలిశారు. ఏప్రిల్ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన నరసింహారావు కుటుంబ సభ్యుల ఖాతాలో...టిడిపి సంక్షేమ నిధి నుండి ఐదు లక్షల ఇన్సూరెన్స్ నగదు జమ అయ్యింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రామును కలిసిన కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞత పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ కన్నీటి పర్యంతమయ్యారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి మనోధైర్యం చెప్పిన ఎమ్మెల్యే రాము అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... కష్టించి పనిచేసే ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యులతో సమన్నారు.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కార్యకర్తలకు ఏం కష్టం వచ్చినా కుటుంబ పెద్దల్లా ఆదుకుంటారన్నారు. వ్యక్తిగత శ్రద్ధతో పాటు వ్యవస్థాగతంగా కార్యకర్తలకు భరోసా ఉండాలనే బీమా సదుపాయం కూడా ఏర్పాటు చేశారన్న ఎమ్మెల్యే రాము ఏటా ఆ ప్రీమియం మొత్తం పార్టీనే చెల్లిస్తుందని చెప్పారు. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక ఇలాంటి పలు విప్లవాత్మక నిర్ణయాల్ని తీసుకున్నారని తెలిపారు. కోటి మంది కార్యకర్తలకు ఒకేసారి బీమా కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం' అని పేర్కొన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ, నేతలు, నాయకులు అండగా ఉంటారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాము తమ కుటుంబానికి ఎంతో అండగా నిలిచారని నరసింహారావు భార్య ప్రభావతి అన్నారు. ప్రమాదం తర్వాత వ్యవసాయ పనులు చేసుకునే బతికే తమ పరిస్థితి తెలుసుకొని భర్త నరసింహారావుకు వైద్య చికిత్సలు అందించడంలో ఎమ్మెల్యే రాము అందించిన సహకారం ఎన్నటికీ మరువలేమన్నారు. కష్టకాలంలో మా కుటుంబానికి అండగా నిలిచిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే రాముకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహులు కుటుంబ సభ్యుడు అఖిల్ శేష్ కుమార్...అరిపిరాల గ్రామ పార్టీ అధ్యక్షుడు చింత కమలయ్య, పార్టీ నాయకులు అందుగుల యేసు పాదం, మద్దాల రాజేష్, రామకూరి సాల్మన్ రాజు, జనసేన నాయకులు గుల్లపల్లి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## యోగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా..చదలవాడ



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 19**
నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యోగా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని యోగా చేసారు ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగాను నిత్య జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని ఉద్దేశంతో యోగా ప్రాధాన్యతను ప్రపంచానికి తెలియజేసేలా దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ నెల 21 వ తేదీన వైజాగ్ మహానగరంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సై జనార్ధన్‌ను కలిసిన తెలుగుదేశం నాయకులు

**వేటపాలెం,పెన్ పవర్,జూన్ 19**
వేటపాలెం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్ ను వేటపాలెం టీడీపీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని శాలువాతో సత్కరించారు.పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్త నాగు,అచ్చంశెట్టి భానుమూర్తి,సాయిని లక్ష్మీనారాయణ,దుర్గారావు, భార్గవ్ ,శంకర్ ,బాణాల ఉమామహేశ్వరరావు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేశ ప్రజల రక్షకుడు రాజ్యాంగ పరి రక్షకుడు రాహుల్ గాంధీ

*నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ*



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 19:**
చిలకలూరిపేట : భిన్నత్వంలో ఏకత్వం వంటి విశిష్ట సిద్ధాంతానికి పుట్టినిల్లు అయిన భారతదేశం ప్రేమ, అభిమానం, ఆప్యాయత, అనురాగం అనే నాలుగు స్తంభాల మీద నిర్మించ బడిన ఐక్యత చిహ్నమని భారత్ జోడో యాత్ర ద్వారా స్వయంగా తెలుసుకొని దేశాన్ని దేశ ప్రజలను దేశాన్ని నడిపించే దిక్సూచి అయిన రాజ్యాంగాన్ని కాపాడాలని కంకణం ధరించిన నిజ రక్షకుడు రాహుల్ గాంధీ అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ అధ్యక్షతన ఈ రోజు ఉదయం చిలకలూరిపేట కాంగ్రెస్ కార్యాలయం వద్ద రాహుల్ గాంధీ జన్మదిన కార్యక్రమం ఘనంగా జరిగింది. రాహుల్ గాంధీ జన్మదిన కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీకి జన్మదిన సందర్భంగా జేజేలు పలికారు. రాహుల్ గాంధీ ఈ దేశానికి దేవుడు ఇచ్చిన వరమని భిన్నత్వంలో ఏకత్వం సిద్ధాంతాన్ని కాపాడే నిజ రక్షకుడని వేనోళ్ళ కొనియాడారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును నాయకులు కార్యకర్తలు కలిసి కట్ చేసి ఒకరికొకరు ఆనందంతో తినిపించు కున్నారు. భారతదేశంలో లౌకికవాదాన్ని కాపాడగలిగిన ఏకైక పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణ బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకొని రాజ్యాంగంపై అధికార పక్షం చేస్తున్న దాడులను విజయవంతంగా తిప్పి కొడుతున్నారని అన్నారు. కొన్ని వందల కోట్ల రూపాయల డబ్బు, వందల ఎకరాల భూములు అత్యంత విలువైన విశాలమైన భవనాలు స్వతంత్ర భారతదేశానికి దానంగా ఇచ్చిన గాంధీ నెహ్రూ కుటుంబ వారసుడైన రాహుల్ గాంధీకి ఈరోజు సొంత నివాస గృహం కూడా లేదని అది వారి నిజాయితీకి దర్పణం వంటిదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల మీద వ్యతిరేకంగా రాహుల్ గాంధీ గళం విప్పిన ప్రతిసారి అవినీతి ఆరోపణలు గుర్తించి అక్రమ కేసులు ద్వారా ప్రభుత్వం భయపెట్టాలని చూస్తుందని భయమంటే తెలియని రాహుల్ గాంధీ అక్రమ కేసులను దూదిపించల వలె తరిమి కొడుతున్నారని అన్నారు రుణభారతాన్ని విముక్తి చేయడం ఒక్క రాహుల్ గాంధీకి మాత్రమే సాధ్యమని కొట్టుమిట్టాడుతున్న యువత భవిత తేజోవంతం చేయడం రాహుల్ గాంధీకి మాత్రమే సాధ్యమని వేనోళ్ల కొనియాడారు ఈ కార్యక్రమంలో రైస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు అద్దంకి అనిల్ కుమార్ చుక్క విన్సెంట్ పాల్ రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ నసురుద్దీన్ జిల్లా కాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షుడు జనాలు జాస్తి నాగాంజనేయులు జిల్లా కాంగ్రెస్ నాయకులు సాగి మల్లికార్జున రావు, రెడ్డెం నర్సిరెడ్డి నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారు చోల స్వప్న కుమార్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాజ్ సిరాజ్ రాహుల్ సేన అధ్యక్షుడు షేక్ లాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యప్పాల అంజిరెడ్డి ఉప్పాల బాబు మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాం బాబు పెదలంక వెంకటేశ్వర్లు అల్లం సుబ్బారావు మంగళగిరి శ్రీనివాసరావు మద్దుల ప్రసాద్ షేక్ దాదాసాహెబ్ షేక్ మస్తాన్ వలి వల్లెపు ఆంజనేయులు ఎన్ గోపి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా గోడప్రతులు ఆవిష్కరించిన.. గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..





**పెన్ పవర్, గుంటూరు, జూన్. 19**
తనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని , విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక , జవాబుదారీ పాలనతో తాను చేపట్టిన ప్రతీ శాఖను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ దశాబ్దాపు ఆదర్శ ప్రజా నాయకుడిగా వినుతికెక్కారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా స్థానిక శ్రీనివాసరావుతోటలో గురువారం అయన గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ గత వైసీపీ నియంతృత్వ , అరాచక పాలనను అంతమొందించడంలో తీసుకురావటంలో పవన్ కళ్యాణ్ ది కీలకపాత్ర అన్నారు. తాను చేపట్టిన పంచాయితీ రాజ్ , అటవీ, పర్యావరణ, గ్రామీణభివృద్ధి, సైన్స్ మరియు టెక్నాలజీ శాఖలను జనసేనాని ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. అవినీతికి , అక్రమాలకు ఏ మాత్రం తావు లేకుండా సుపరిపాలన చేస్తున్న పవన్ కళ్యాణ్ కు ప్రజలు తమ హృదయాల్లో ప్రత్యేక స్థానం ఇచ్చారని పేర్కొన్నారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రిగా ప్రధాని మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు చేదోడు వాదోడుగా ఉంటూ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దేందుకు పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. కూటమి నేత్రత్వంలో రాష్ట్ర ప్రశాంతంగా ఉన్నారని రానున్న రోజుల్లో దేశానికే స్ఫూర్తి దాయకంగా రాష్ట్రం నిలుస్తుందన్నారు. గుండెల నిండా దేశభక్తి , సమాజం పట్ల బాధ్యత , ప్రజల పట్ల ప్రేమ ఉన్న పవన్ కళ్యాణ్ బాటలో తాము పయనిస్తునందుకు ప్రతీ క్షణం గర్వపడుతున్నామని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో నాజర్ వలి , మెహబూబ్ బాషా , కొత్తకోట ప్రసాద్ , బద్రి , నందూరి స్వామి , బాలకృష్ణ, శేషు , ఉదయ్ చంద్ర, వెంకట్ , బద్రిశెట్టి రాంబాబు, షంషేర్ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ సహా పలు ప్రపంచరికార్డుల సాధనే లక్ష్యంగా యోగాంధ్ర : ప్రత్తిపాటి

**యోగాంధ్ర విజయవంతానికి అధికారులు చక్కని సమన్వయంతో పనిచేయాలి : ప్రత్తిపాటి**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 19:**
చిలకలూరిపేట: గిన్నిస్ రికార్డు సహా పలు ప్రపంచ రికార్డుల సాధనే లక్ష్యంగా కూటమిప్రభుత్వం 21న విశాఖలో ప్రతిష్ఠాత్మకంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం సాయంత్రం బీజేపీ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు క్యాంప్ కార్యాలయంలో యోగాంధ్ర విజయవంతంపై మంత్రులు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. యోగాంధ్ర నిర్వహణ, విజయవంతంపై మంత్రులు నారాయణ, డోలా బాల వీరాంజనేయస్వామి, సత్యకుమార్ లతో చర్చించిన ప్రత్తిపాటి, కూటమిపార్టీల శ్రేణులు, మెప్మా, సచివాలయ సిబ్బందితో మాట్లాడి, యోగాంధ్రను భారీస్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు. రాష్ట్ర అధికార యంత్రాంగం పనితీరుపై జాతీయస్థాయిలో చర్చ జరిగేలా అధికారులు చక్కని సమన్వయంతో యోగాంధ్ర నిర్వహించాలని ప్రత్తిపాటి సూచించారు. సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, మాజీ ఎమ్మెల్యే, పిఠాపురం టీడీపీ ఇంచార్జి వర్మ, చైర్మన్ ప్రణయ్ గోపాల్, కూటమిపార్టీల నాయకులతో పాటు, విశాఖ మహానగర మెప్మా ఎండీ భాస్కర్, మెప్మా, సచివాలయ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహించిన అర్బన్ ఎస్ఐ హాజరత్తయ్య



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 19:**
చిలకలూరిపేట : పట్టణంలోని నరసరావుపేట సెంటర్ వద్ద అర్బన్ ఎస్ఐ హజరత్తయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హజరత్తయ్య మాట్లాడుతూ, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు, అర్బన్ సీఐ రమేష్ సూచనల మేరకు వాహనాల తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.తనిఖీలలో భాగంగా వాహనదారుల పత్రాలను తనిఖీ చేయడంతో పాటు, నిబంధనలు పాటించని వాహనాలకు అపరాధ రుసుము (ఫైన్) విధించారు.ట్రాఫిక్ నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం ఈ తనిఖీ ప్రధాన ఉద్దేశ్యమని ఎస్ఐ హజరత్తయ్య పేర్కొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులు అభినందించిన అధికారులు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 19**
బాపట్ల : ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ ఎంపికైన కర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వినూత్న శంషాధి సుభాన సుశీలను ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంఈఓలు మనోరంజని విజయ శ్రీలు అభినందించారు.అంతర్జాతీయ యోగా డే సన్నాహ కార్యక్రమాల్లో భాగంగా కర్లపాలెం జడ్పీ హైస్కూల్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయశ్రీ,ఉపాధ్యాయులు కాగిత ఫ్రాన్సిస్ఉ,దయ్ కుమార్,నక్క సంతోష్,శ్రీనివాసరావు,సుబ్బారెడ్డి,వీర జ్యోతి,భవానీ దేవి తదితరులు పాల్గొన్నారు.



# ‘థగ్ లైఫ్’కు మేం సపోర్ట్ చేస్తాం.. సుప్రీంకు తెలిపిన కర్ణాటక ప్రభుత్వం




**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళ స్టార్ హీరో కమల్ హాసన్ నటించి, నిర్మించిన రీసెంట్ మూవీ ‘థగ్ లైఫ్’. ఈ మూవీని కర్ణాటకలోని థియేటర్లలో ప్రదర్శించకపోవడంపై సుప్రీంకోర్టు.. కర్ణాటక ప్రభుత్వాన్ని తీవ్రంగా మందలించిన విషయం తెలిసిందే. కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని సూచించినందుకు కర్ణాటక హైకోర్టును కూడా తప్పుబట్టింది. సెన్సార్ బోర్డు అనుమతి పొందిన ఏ సినిమానైనా రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేయాల్సిందేనని జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విషయంపై కర్నాటక ప్రభుత్వం స్పందన తెలపాలని ఆదేశిస్తూ.. ఒక రోజు టైం ఇచ్చింది. నేడు గురువారం (జూన్19న) ‘థగ్ లైఫ్’ అనధికారిక బ్యాన్‌కు సంబంధించిన పిల్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ మన్మోహన్?లతో కూడిన ధర్మాసనం ఈ వివాదాన్ని నేడు ముగించింది. థగ్ లైఫ్ స్క్రీనింగ్‌కు ఎట్టకేలకు రక్షణ కల్పిస్తామని కర్ణాటక ప్రభుత్వం నుంచి హామీ లభించింది. ఈమేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం నేడు సుప్రీంకోర్టుకు వెల్లడించింది. దీంతో థగ్ లైఫ్ కన్నడ నాట ఎలాంటి రెస్పాన్స్ దక్కించుకుంటుందో అనే ఆసక్తి నెలకొంది. మధ్యాహ్నం కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు మందలిస్తూ.. సినిమా రిలీజ్ పై నెలకొన్న బెదిరింపులను, అడ్డుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవడం మీ బాధ్యత అని సూచనలు ఇచ్చింది. తరచూ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ పలు సంఘాలు ఆందోళనలు చేయడంతో కళాసృష్టి నిలిచిపోతోందని గుర్తుచేసింది. కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ డిమాండ్? చేస్తూ హైకోర్టు ఇటీవల చేసిన వ్యాఖ్యలను కూడా సుప్రీం విమర్శించింది.

**అసలేం జరిగిందంటే:**

‘థగ్ లైఫ్’మూవీ జూన్ 5న కర్ణాటకలో విడుదల కావాల్సి ఉంది. కానీ కన్నడ భాష “తమిళం నుండి పుట్టింది” అని కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యతో వివాదంలో చిక్కుకుంది. చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్య, ముఖ్యంగా కన్నడ అనుకూల వర్గాలలో ఆగ్రహాన్ని రేకెత్తించింది. పలు సంఘాలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. కానీ కమల్ హాసన్ దానికి అంగీకరించలేదు. తన వ్యాఖ్యను తప్పుగా అర్థం చేసుకున్నారని మరియు తాను కన్నడ భాషను గౌరవిస్తానని ఆయన అన్నారు. హైకోర్టు కూడా కమల్ కామెంట్స్ ను తప్పుబడుతూ.. క్షమాపణ చెప్పాల్సిందేనని స్పష్టం చేసింది.

ఇక కర్ణాటక ప్రభుత్వం‘థగ్ లైఫ్’మూవీ బ్యాన్ చేయడంపై కమల్ హాసన్ సుప్రీంకోర్టు వెళ్లాడు. ఈ మూవీ స్క్రీనింగ్‌కు అనుమతులు మంజూరు చేయాలని.. బెంగళూరుకు చెందిన ఎం.మహేష్ రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీం కోర్టు కర్ణాటక ప్రభుత్వాన్ని మందలిస్తూ.. రిలీజ్ కు పర్మిషన్ ఇచ్చింది.

# మిస్సైల్లను చూసాం.. చావు ఖాయం అనుకున్నాం.. ఇరాన్ విధ్వంసంపై ఇండియన్ స్టూడెంట్స్ రియాక్షన్..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ముదురుతున్న క్రమంలో భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధులో భాగంగా తొలివిడత 110 మంది భారతీయ భారతీయ విద్యార్థులు ఇండియాకు తిరిగొచ్చిన సంగతి తెలిసిందే. గురువారం ( జూన్ 19 ) తెల్లవారుజామున దేశ రాజధాని ఢిల్లీలో ల్యాండ్ అయిన ఈ విమానంలో విద్యార్థులు క్షేమంగా స్వదేశానికి చేరుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ఇరాన్ లో తమ భయానక అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ఆకాశంలో మిస్సైళ్ళను చూశామని.. పరిసర ప్రాంతాల్లో బాంబుల శబ్దం విని వణికిపోయామని అన్నారు. చావు ఖాయమని అనుకున్నామని.. ఆ విధ్వంసాన్ని తలచుకుంటే ఇప్పటికీ భయంతో వణుకుపుడుతోందని అన్నారు స్టూడెంట్స్. క్షిపణులను కళ్లారా చూశామని.. బాంబు శబ్దాలు విని వణికిపోయామని అన్నారు. దాడుల సమయంలో తాము ఉన్న బిల్డింగులు కూడా కదిలాయని అన్నారు స్టూడెంట్స్. ఈ పరిస్థితి ఏ ఒక్కరికి రాకూడదని అన్నారు. ఇండియాకు తిరిగి వస్తామో లేదోనని బయపడ్డామని అన్నారు. ఇరాన్ లో పరిస్థితి చాలా దారుణంగా ఉందని.. తమను త్వరగా ఇండియాకు తీసుకొచ్చిన భారత ప్రభుత్వానికి, ఇండియన్ ఎంబసీకి రుణపడి ఉంటామని అన్నారు స్టూడెంట్స్.ఇదిలా ఉండగా.. ఇరాన్ అణ్వాయుధ దేశంగా మారేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? స్పష్టం చేశారు. ఈ విషయంలో మొండిపట్టుదల వీడి సరెండర్ కావాలని ఇరాన్ సుప్రీం లీడర్? అయతుల్లా అలీ ఖమేనిని హెచ్చరించారు. బేషరతుగా లొంగిపోయి అణ్వాయుధాలు తయారుచేయబోమని ఒప్పందం కుదుర్చుకోవాలని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ యుద్ధం ముగించాలంటే అణ్వాయుధాల గురించి మర్చిపోవాల్సిందేనన్నారు. ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని, ఆయనను వెతికి మరీ చంపగలమని ట్రూత్ సోషల్?లో ట్రంప్ పేర్కొన్నారు. ఖమేనీ మొండి వైఖరికి ఇరాన్ ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారని చెప్పారు. టెహ్రాన్? లో మరింత తీవ్ర దాడులు జరుగుతాయని, ఆ ప్రాంతాన్ని వదిలి దూరంగా వెళ్లిపోవాలని ఇరాన్ ప్రజలకు ట్రంప్ సూచించారు.

# విడాకులకు బ్రేక్: కుదిరిన పాకెట్ మనీ అగ్రిమెంట్, నెలకు రూ.15వేలు..!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ రోజుల్లో యువతకు సహనం చాలా తక్కువగా ఉంటోంది. అందుకే పెళ్లైన కొన్ని నెలలకే వారి జీవితాల్లో కలహాలు ఏర్పడుతూ కాపురం చేయలేమంటూ విడిపోతున్నారు. ఇంట్లో తల్లిదండ్రుల నుంచి కోర్టులు వరకు జంటలు విడిపోకుండా వారికి కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో మాత్రమే వివాహ సంబంధాలను కాపాడగలుగుతున్నారు. అయితే ఇటీవల అర్థాంతరంగా ముగియాల్సిన ఒక ప్రేమ జంట వైవాహిక జీవితాన్ని వారు తిరిగికొనసాగించటానికి అంగీకరించటంపై సుప్రీం కోర్టు కూడా సంతోషం వ్యక్తం చేసింది. గత ఏడాది ఫిబ్రవరిలో ముంబై, జౌన్ పూర్ ప్రాంతాలకు చెందిన ప్రేమ జంట వివాహం చేసుకుంది. అంతే పెళ్లైన నాలుగు నెలలకే వారి కాపురంలో వచ్చిన కలహాలు వారిని విడిపోయేలా చేశాయి. ఈ క్రమంలో వారు ఒకరిపై మరొకరు కేసులు కూడా పెట్టుకున్నారు. చివరికి వ్యవహారం సుప్రీం కోర్టు దాకా వెళ్లింది. వారి కేసు విన్న న్యాయమూర్తి కూడా వారిద్దరు కలిసుండటం కష్టమని అర్థం చేసుకున్నారు. కేసును సాగతీయటం కంటే ఇద్దరూ కూర్చుని మాట్లాడుకోవటం మంచిదని సూచించారు.అయితే కేసును మధ్యవర్తిత్వానికి పంపిన కొన్ని నెలలకే ఆశ్చర్యకరమైన అంగీకారం వారిద్దరి నుంచి రావటం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈసారి విడాకులకు బదులు వారిద్దరూ అంగీకరించిన ఒక అగ్రిమెంట్ కోర్టు ముందుకు వచ్చింది. అగ్రిమెంట్ ప్రకారం భర్త ప్రతినెల భార్యకు ఖర్చులకోసం రూ.15వేల యూపీఐ పేమెంట్ చేసేందుకు అంగీకరించారు. అలాగే ఇంటి పని, వంట పని చేసేందుకు సహాయకురాలిని ఏర్పాటుకు కూడా వారు అంగీకరించారు. ఇదే క్రమంలో ఇద్దరి ఫ్యామిలీలు జంటను సంతోషంగా ఉంచేందుకు వారికి ఏకాంత సమయాన్ని అందించాలని, వారి మధ్య బంధం బలపడేందుకు అది దోహదపడుతుందని భావించారు.

అలాగే ఇప్పటి వరకు ఒకరిపై మరొకరు పెట్టుకున్న అన్ని కేసులను వెనక్కి తీసుకోవాలని, ఇప్పటి వరకు జరిగినదంతా మరచిపోయి ముందుకు సాగాలని ఇరు కుటుంబాలు నిర్ణయించాయి.

మొత్తానికి విడాకుల వరకు వెళ్లిన ప్రేమ జంట వైవాహిక జీవితం చివరికి వారు కూర్చుని మాట్లాడుకోవటం వల్ల తిరిగి చిగురించింది. వారి బంధం బలపడేందుకు కుటుంబం కూడా సహకారం అందించటానికి ముందుకు రావటం సమస్యను సులువుగా పరిష్కరించగలిగింది. జంట తీసుకున్న నిర్ణయంపై జస్టిస్ పార్థీవాలా బెంచ్ కూడా హర్షం వ్యక్తం చేసింది.

# ఆ వ్యాపారంపై రూ.8వేల కోట్లు కుమ్మరిస్తున్న అంబానీ.. పీక్స్‌కి పోటీ..




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోనే కాక ఆసియాలో అత్యంత సంపన్న వ్యాపావేత్తగా కొనసాగుతున్న ముఖేష్ అంబానీ ఏదైనా వ్యాపారంలోకి అడుగుపెట్టాడంటే తన వ్యూహాలతో కంపెనీని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తారు. టెలికాం నుంచి బెవరేజెస్ వరకు అన్ని రంగాల్లో ఆయన ప్రయాణాన్ని చూస్తే మనకు ఈ విషయం అర్థం అవుతుంది. రిలయన్స్ కన్జూమర్ ప్రొజక్ట్స్ కింద ఉన్న ఎఫ్ఎంసీజీ కంపెనీ రిలయన్స్ రిటైల్ వెంచర్. అయితే రానున్న 12 నుంచి 15 నెలల కాలంలో రిలయన్స్ తన శీతల పానీయాల వ్యాపారాన్ని విస్తరించేందుకు దాదాపు రూ.8వేల కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా కొత్తగా 12 ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్లు, కో ప్యాకేజింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ చర్యలు కోకాకోలా, పెప్సికో వంటి విదేశీ కంపెనీలకు భారత మార్కెట్లో గట్టి పోటీని ఇవ్వగలదని రిలయన్స్ భావిస్తోంది. కంపెనీ ఈ ఏడాది ప్రారంభంలో గౌహతిలో జెరిచో ఫుడ్స్ అండ్ బెవరేజెస్ సంస్థతో ఉత్పత్తి కోసం జతకట్టింది, అలాగే బీహార్ లో మరో ప్లాంట్ ఏర్పాటు జరుగుతోంది. ఇదే తరహాలో భాగస్వామ్యాల ద్వారా ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాని రిలయన్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. భారత ఎఫ్ఎంసీజీ రంగంలో శీతలపానీయాలపై రిలయన్స్ భారీగా బెట్ వేస్తోంది. క్యాంపా కోలా బ్రాండ్ కొనుగోలు తర్వాత దానిని వేగంగా విస్తరించేందుకు అంబానీ ప్రయత్నిస్తున్నారు. సరసమైన ధరలకు శీతలపానీయాలను మార్కెట్లోకి కంపెనీ విడుదల చేయటం పెద్ద పోటీని ప్రేరేపించింది. ప్రస్తుతం శీతలపానీయాల వ్యాపారం కింద రిలయన్స్ క్యాంపా కోలా, సోస్యో, స్పిన్నర్, రస్కిక్, ఇండిపెండెన్స్ బ్రాండ్ల కింద వివిధ ఉత్పత్తులను విక్రయిస్తోంది. ప్రస్తుతం కంపెనీ 18 పానీయ ఉత్పత్తి కేంద్రాలను కలిగి ఉంది. విదేశాలకు కూడా క్యాంపా ఉత్పత్తులను విస్తరించిన రిలయన్స్, శ్రీలంకలో ముత్తయ్య మురళీధరన్ తో జతకట్టి స్పోర్ట్స్ డ్రింక్ స్పిన్నర్ ను రూ.10కి విక్రయించేందుకు ప్రయత్నిస్తోంది. అలాగే అనేక అరబ్ దేశాలకు సైతం ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ శీతలపానీయం క్యాంపా కోలా రూ.వెయ్యి కోట్ల వ్యాపారం చేయగా.. ఇండిపెండెన్స్ కూడా రూ.వెయ్యి కోట్ల రెవెన్యూ జనరేట్ చేసింది. దేశంలో ముందుగానే వచ్చిన రుతుపవనాలు ఈ ఏడాది పీక్ సమ్మర్ సేల్స్ ని దెబ్బతీశాయి.

# ఒళ్లు గగుర్లుపొడిచే సీన్..ప్యాంట్లో దాచి 104 పాములు అక్రమరవాణా..బార్డర్‌లో చిక్కిన స్నేక్స్ స్మగ్లర్



**హైదరాబాద్ పెన్ పవర్:** పామును చూస్తేనే అంతదూరం ఎగిరి దుంకుతాం..మరి దగ్గరగా వస్తే భయంతో పరుగులు పెడతాం..అలాంటిది ఓ వ్యక్తి పాములను ప్యాంట్లో పెట్టుకుని వందల కిలోమీటర్లు ప్రయాణించి సరిహద్దులు దాటేందుకు యత్నించాడు. అతడి ప్యాంట్లో ఉన్న కుప్పలుకుప్పలుగా ఉన్న పాములను చూసి అధికారులంతా షాక్ అయ్యారు. వైల్డ్ లైఫ్ ట్రాఫికింగ్ కు పాల్పడుతున్న వ్యక్తిని చైనా,హాంకాంగ్ బార్డర్ లో అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. హాంకాంగ్ నుంచి చైనాకు పాములను అక్రమ రవాణా చేస్తున్న ఓ వ్యక్తి హాంకాంగ్,షెంజెన్ బార్డర్లో కస్టమ్స్ అధికారులు చిక్కాడు. తనిఖీ లసమయంలో స్మగ్లర్ ప్యాంట్లో దాచిన డ్రాస్టింగ్ బ్యాగుల్లో దాచి పెట్టిన పాములను షాక్ అయ్యారు. ఈ బ్యాగుల్లో దాదాపు 104 వివిధ రకాల జాతులకు చెందిన పాములున్నాయి. దీంతో వన్యప్రాణుల అక్రమ రవాణాపై ఆందోళన, చైనా బయోసెక్యూరిటీపై అనుమానాలు వ్యక్తం చేశారు అధికారులు.

హాంకాంగ్ నుంచి చైనాకు 100కు పైగా పాములను అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తిని చైనా కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. చైనా కస్టమ్స్ అథారిటీ ప్రకారం ..స్మగ్లర్లు ప్యాంట్లో పాములతో కూడిన సంచులు బయటపడ్డాయి. వివిధ రకాల ఆకారం, పరిమాణం,రంగులో ఉన్న పాములు ఆ వ్యక్తి ప్యాంటులో బయటపడ్డాయి. 100పాములను అక్రమంగా రవాణాచేస్తూ వ్యక్తి పట్టుబడటంతో వన్యప్రాణుల అక్రమరవాణాపై ఆందోళన లేవనెత్తిప్పటికీ..వివిధ రకాల జాతుల పాములు పట్టుబడటంతో ఈ ఘటన ఆసక్తి రేకెత్తించింది. జంతువుల అక్రమ రవాణాకు కేంద్రంగా ఉన్న హాంకాంగ్ వన్యప్రాణుల అక్రమ రవాణాను ఎదుర్కోవడానికి కొన్నేళ్లుగా ప్రయత్నాలుచేస్తోంది. చైనా కఠినమైన బయోసెక్యూరిటీ రూల్స్ అమలు చేస్తోంది. అనుమతి లేకుండా స్థానికేతర జాతుల దిగుమతిని నిషేధించింది. కస్టమ్స్ అథారిటీ చెప్పిన వివరాల ప్రకారం చట్టాలను ఉల్లంఘించేవారి పై చట్టపరమైన చర్యలు అమలు చేస్తోంది. అయితే 104 పాములు ప్యాంట్లో దాచుకొని స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తికి ఏ శిక్ష పడిందో ఇంకా తెలియలేదు.

# రెండు తలలు, మూడు కళ్లు..వింత ఆవుదూడ జననం..పూజలు చేస్తున్న జనం

**హైదరాబాద్ పెన్ పవర్:** వింత ఆవుదూడ జననం..రెండు తలలు, మూడు కళ్లు..భగవంతుని మహిమ, స్వరూపం అని ప్రజలు పూజలు..అద్భుతమైన వింత దృశ్యాన్ని చూసేందుకు స్థానికులు, చుట్టు పక్కల గ్రామాల వారు వస్తున్నారు. ఈ అరుదైన ఘటన యూపీలోని భాగ్ ఫత్ జిల్లాలో చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని భాగ్‌పత్‌లోని తిక్రి గ్రామంలో రెండు తలలతో ఓ దూడ జన్మించింది. ఆ దూడకు 2 తలలు ,3 కళ్ళు ఉన్నాయి. ప్రస్తుతం అది ఆరోగ్యంగా ఉంది. బాగ్‌పత్ చుట్టుపక్కల స్థానికులు ,ప్రజలు ఈ వింత దృశ్యాన్ని చూడటానికి తండోపతండాలుగా వచ్చారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూన్ 18న ఈ వింత ఆవుదూడ జన్మించింది..స్థానికులు, చుట్టు పక్కల గ్రామాల వారు దీనిని ఓ మహిమగా చూస్తున్నారు.. దూడను దేవుని ఆశీర్వాదంగా పూజిస్తున్నారు. కొందరు ఆ దూడకు కానుకలు కూడా పెట్టి వెళ్తున్నారని ఆవు యజమాని చెప్పారు. రెండు తలల దూడ జననం ఇప్పుడు తిక్రి లో చర్చనీయాంశంగా మారింది. నేలపై వింత దూడ ..దాని చుట్టూ చాలా మంది జనం గుమికూడిన ఫొటోలు వీడియోలు ఇంటర్నెట్ లో హల్ చల్ చేస్తున్నాయి. సందర్శకులు దీనిని ప్రకృతి అద్భుతంగా చెప్పుకుంటున్నారు. రెండు తలల ఆవుదూడ జననంతో ఆ గ్రామంలో కొత్త సందడి నెలకొంది. రెండు తలల దూడ: వైద్యులేమంటున్నారంటే.. పశువైద్య వర్గాల సమాచారం ప్రకారం..దీనిని రెండు తలల ఆవు, లేదా పాలీసెఫాలీ దూడ అని కూడా పిలుస్తారు. ఇది రెండు తలలతో జన్మించిన జంతువు. ఇది అరుదైన పుట్టుక. పిండం అసంపూర్ణంగా విడిపోవడం లేదా రెండు పిండాల కలయిక కారణంగా సంభవిస్తుంది. ఈ పరిస్థితి ఉన్న చాలా దూడలు చనిపోయి జన్మించినప్పటికీ, కొన్ని స్వల్ప కాలం



జీవించగలవని పశువైద్యులు చెబుతున్నారు

**గతంలో ఇలాంటి ఘటనలు..**

భారత్ తో సహా ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు చాలానే జరిగాయి. ఇటీవల సెప్టెంబర్ 2024లో మంగళూరులోని కిన్నిగోలి ప్రాంతానికి చెందిన జయరామ్ జోగి తన ఆవు రెండు తలలు కలిగిన దూడకు జన్మనిచ్చిందని రిపోర్టులు చెబుతున్నాయి.


# అలా అయితే పవన్‌తో రౌడీ పోటీపడాల్సిందే?

టాలీవుడ్ నుంచి త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతున్న క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ హరి హర వీరమల్లు, కింగ్ డమ్. పవన్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న %-%హరి హర వీరమల్లు%-% ఆయన నటిస్తున్న తొలి ప్యాన్ ఇండియా మూవీ, అలాగే పవన్ నటిస్తున్న తొలి పీరియాడిక్ ఫిల్మ్. ఈ మూవీ గత కొంత కాలంగా వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. క్రిష్‌తో పాటు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

జనవరి 14, 2022న ముందు ఈ మూవీని రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ అది కుదరలేదు. అప్పటి నుంచి ఈ సినిమా రిలీజ్ నిరవదికంగా వాయిదా పడుతూ వస్తోంది. జూన్ 12న ఫైనల్‌గా రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ అది కూడా వాయిదాపడింది. ఇప్పుడు కొత్త డేట్ వినిపిస్తోంది. ఈ మూవీని జూలై 18న రిలజ్ చేస్తారని, లేదా జూలై 25న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారని ప్రచారం జరుగుతోంది. ఇక ఇదే తరహాలో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటించిన పాన్ ఇండియా మూవీ -కింగ్‌డమ్ - వరుసగా వాయిదాపడుతూ వస్తోంది. గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై విజయ్ దేవరకొండ భారీ అంచనాలే పెట్టుకున్నాడు. -లైగం - ఫ్లాపుతో కొత నిరాశకు గురైనా ఈ సినిమాతో మళ్లీ బౌన్స్ బ్యాక్ కావాలనే గట్టి నమ్మకంతో ఉన్నాడు. అయితే వివిధ కారణాల వల్ల ఈ సినిమా రిలీజ్ వరుసగా పోస్ట్ పోన్ అవుతూ అందిరిని షాక్‌కు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ మూవీని జూలై 25న మేకర్స్ రిలీజ్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. %-%హరి హర వీరమల్లు - జూలై 18న వస్తే ఓకే కానీ అదే జూలై 25న థియేటర్లలోకి వస్తేనే అసలు సమస్య మొదలవుతుందని, అది -కింగ్‌డమ్ -కు తీవ్ర ఇబ్బందిని కలిగించి వసూళ్లపై ప్రభావాన్ని చూపుతుందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. వారం గ్యాప్‌తో రెండు భారీ సినిమాలు రిలీజ్ కావడం కూడా బాక్సాఫీస్ ని ప్రభావితం చేస్తుందని, ఈ విషయంలో ఇరు సినిమాల మేకర్స్ ఆలోచించుకుంటే మంచిదని అభిమానులు కోరుకుంటున్నారు.



ఆకాంక్ష శర్మ గ్లామర్ మరియు గ్రేస్ ప్రసరిస్తుంది







అలియా భట్ కేన్స్ 2025లో గూచీ చీర మరియు పాత హాలీవుడ్ శోభను చంపింది

## నేడు ఇండియా, ఇంగ్లాండ్ తొలి టెస్ట్.. లైవ్ స్ట్రీమింగ్, టైమింగ్స్, షెడ్యూల్ వివరాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ 2025-2027 లో భాగంగా టీమిండియా తొలి సవాలుకు సిద్ధమవుతుంది. ఇంగ్లాండ్ తో వారి గడ్డపై తొలి సిరీస్ రూపంలోనే భారత్ కు కఠిన సవాలు ఎదురు కానుంది. శుక్రవారం (జూన్ 20) నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా హెడ్డింగ్లీలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కు ముందు ఇరు జట్లు ఆత్మ విశ్వాసంతో బరిలోకి దిగుతున్నాయి. ఈ సిరీస్ లో ఆతిధ్య ఇంగ్లాండ్ క్లియర్ ఫేవరేట్ గా కనిపిస్తుంది. అదే సమయంలో భారత్ కుర్రాళ్లతో ఎలా ఆడుతుందో ఆసక్తికరంగా మారింది.

ఈ సారి భారత్ పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ కూడా ఇవ్వలేరని మాజీలు జోస్యం చెబుతున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభమాన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. మరోవైపు బెన్ స్టోక్స్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ జట్టు పటిష్టంగా కనిపిస్తుంది. ఇటీవలే ఆ జట్టులోని ఆటగాళ్లు సూపర్ ఫామ్ లో ఉండడంతో సిరీస్ గెలవాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.

### లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ చూడాలంటే..?

భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ సిరీస్ ను టీవీల్లో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. సోనీ స్పోర్ట్స్ 1, సోనీ స్పోర్ట్స్ 5, సోనీ స్పోర్ట్స్ 3 (హిందీ), సోనీ స్పోర్ట్స్ 4 (తమిళం, తెలుగు) మ్యాచ్ లను ఎంజాయ్ చేయొచ్చు. ఇక ఆన్ లైన్ లైవ్ స్ట్రీమింగ్ జియో హాట్ స్టార్ లో చూడొచ్చు. ఇటీవలే ఐపీఎల్ 2025 హక్కులను సొంతం చేసుకున్న జియోహాట్‌స్టార్.. టెస్ట్ సిరీస్ డిజిటల్ హక్కులను సైతం సొంతం చేసుకుంది. భారత కాలమాన ప్రకారం 5 టెస్ట్ మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 3:30 నిమిషాలకు ప్రారంభమవుతాయి.

**టీవీ ప్రసారం: సోనీ స్పోర్ట్స్ 1, సోనీ స్పోర్ట్స్ 5, సోనీ స్పోర్ట్స్ 3 (హిందీ), సోనీ స్పోర్ట్స్ 4 (తమిళం, తెలుగు)**

ఆన్‌లైన్ స్ట్రీమింగ్: జియో హాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్ ( https://www.jiohotstar.com/ ) లో లైవ్ స్ట్రీమింగ్ అందుబాటులో ఉంటుంది .

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

**ఇంగ్లాండ్ జట్టు:**

బెన్ స్టోక్స్ (కెప్టెన్), షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడాన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, ఓల్లీ పోప్, జో రూట్, జామీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్

**ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ 2025 టెస్ట్ సిరీస్ షెడ్యూల్**

1వ టెస్ట్: జూన్ 20-24 - హెడ్డింగ్లీ, లీడ్స్
2వ టెస్టు: జూలై 2-6 - ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్
3వ టెస్టు: జూలై 10-14 - లార్డ్స్, లండన్
4వ టెస్టు: జూలై 23-27 - ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్
5వ టెస్టు: జూలై 31-ఆగస్టు 4 - కియా ఓవల్, లండన్

## కోహ్లీ, రోహిత్‌లు లేకపోతేనే మంచిది.. వారి బ్యాటింగ్ ఘోరం: ఇర్ఫాన్ పఠాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** శుక్రవారం (జూన్ 20) నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా హెడ్డింగ్లీలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్ లో ఆతిధ్య ఇంగ్లాండ్ క్లియర్ ఫేవరేట్ గా కనిపిస్తుంది. మరోవైపు కుర్రాళ్లతో నిండిన భారత జట్టు ఎలా రాణిస్తారో ఆసక్తికరంగా మారింది. ఇంగ్లాండ్ లోని పిచ్ లు భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. యువ కెప్టెన్ శుభమాన్ గిల్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ కు షాక్ ఇవ్వాలని భారత్ భావిస్తుంది. మరోవైపు ఇంగ్లాండ్ మాత్రం సొంతగడ్డపై భారత్ ను చిత్తు చేయాలని భావిస్తుంది. అనుభవజ్ఞులు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత జట్టు బలహీనంగా కనిపిస్తుంది. ఇంగ్లాండ్ తో సిరీస్ కు ముందే రోహిత్, విరాట్ ఇద్దరూ కూడా టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పారు. దీంతో ఇంగ్లాండ్ పై భారత్ ఘోరంగా ఓడిపోతుందని ఇప్పటికే చాలామంది మాజీలు జోస్యం చెప్పారు. అయితే టీమిండియా మాజీఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ మాత్రం రోహిత్, కోహ్లీ లేని కనిపించదని తన భిప్రాయాన్ని తెలిపాడు."రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకపోవడం వల్ల భారత జట్టు ఓడిపోతుందని చాలా మంది అనుకుంటున్నారు. కానీ వారిద్దరి లేని లోటు జట్టుపై పడదని నేను నమ్ముతున్నాను. గత ఏడాదిన్నర కాలంగా వారి ఆట ఘోరంగా ఉంది. వారి నుంచి మంచి ప్రదర్శనలు మిస్ అయ్యాయి. ఇద్దరూ బిగ్ ప్లేయర్స్. కానీ పర్ఫార్మెన్స్ బాగా లేదు. జట్టులో ఒక కొత్త ప్లేయర్ 20-25 సగటున పరుగులు చేస్తే అతను కోహ్లీ లేని లోటు తీర్చినట్టే. ఇటీవలే కాలంలో కోహ్లీ తొలి ఇన్నింగ్స్ లో కేవలం 15 పరుగుల చొప్పున మాత్రమే పరుగులు చేశాడు".అని ఇర్ఫాన్ పఠాన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఒక వీడియోలో అన్నాడు. ఈ సందర్భంగా కరుణ్ నాయర్ పై ప్రశంసలు కురిపించాడు. " నా అభిప్రాయం ప్రకారం, కరుణ్ నాయర్‌ను ఆడించడం మంచి ఎంపిక. ఎందుకంటే అతను అంతర్జాతీయ క్రికెట్ ఆడి ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో గొప్ప ఫామ్‌లో కనిపించాడు. ప్రస్తుత ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే సాయి సుదర్శన్ ముందుండవచ్చు. కానీ అది వైట్-బాల్ క్రికెట్‌లో. కరుణ్ నాయర్ రెడ్-బాల్ క్రికెట్‌లో క్రమం తప్పకుండా ప్రదర్శన ఇచ్చాడు" అని పఠాన్ గుర్తు చేశాడు.






On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com